# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 318, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -21 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## కర్ణాటకలో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై ఆరు నెలల పాటు సస్పెన్షన్ వేటు



- హనీ ట్రాప్ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తిన బీజేపీ ఎమ్మెల్యేలు
- సభా కార్యక్రమాలను అడ్డుకున్నందుకు సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపిన స్పీకర్
- సస్పెన్షన్‌కు గురైన ప్రతిపక్ష ఎమ్మెల్యేల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి అశ్వథ్ నారాయణ్

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం... విద్యాశాఖ మూసివేత... తనదైన శైలిలో మస్క్ ట్వీట్



- అమెరికా విద్యాశాఖ మూసివేతకు ట్రంప్ ఆమోదం
- విద్యా వ్యవహారాలపై ఇకమీదట రాష్ట్రాలకే అధికారాలు
- ఈ మేరకు ఉత్తర్వులు

## జాతీయ గీతాన్ని అగౌరపర్చిన నితీశ్ కుమార్.. తేజస్వీ యాదవ్ మండిపాటు



పాట్నా: బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు.

## తక్కువ వడ్డీకే రుణాలివ్వండి.. నాబార్డు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ



- కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు ఛైర్మన్‌కు రేవంత్ విజ్ఞప్తి
- స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరిన సీఎం
- నాబార్డు స్కీమ్‌లు నిధులు మార్చి 31లోగా ఉపయోగించుకోవాలని అధికారులకు సీఎం సూచిన

# ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా..

## నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం



- నారా దేవాన్ష్ పుట్టినరోజు
- వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం"తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం
- వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం"అన్న ప్రసాద కేంద్రంలో ప్రసాదాల వితరణ
- వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం"24 క్లేమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనేనన్న ముఖ్యమంత్రి
- వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం"



అమరావతి : సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తు లకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రం లో మిగతా..2లో

## అధికారంలోకి వచ్చి పదిహేను నెలల అవుతున్నా ఆ ఉద్యోగాలు ఎక్కడ...

- బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుందన్న హరీశ్ రావు
- నిరుద్యోగుల ఆశలపై భట్టి విక్రమార్క బకెట్ల కొద్ది నీళ్లు చల్లారని విమర్శ
- నియామకాలపై దుష్ప్రచారం చేయవద్దన్న హరీశ్ రావు



హైదరాబాద్ : వంటంతా అయ్యాక గంటె తిప్పి నట్లుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఉందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు.

## రోడ్లు లేక మా జిల్లాలో పిల్లనిచ్చే పరిస్థితి లేదు: స్పీకర్ గడ్డం ప్రసాద్



హరీశ్‌రావు మధ్య డైలాగ్ వార్

- బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రమంతటా రోడ్లు వేశామన్న మాజీ మంత్రి
- మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదన్న స్పీకర్
- తెలంగాణ శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆసక్తికర సంభాషణ
- రోడ్ల నిర్మాణం అశంపై మంత్రి కోమటిరెడ్డి,
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్‌కు సభలో కొద్దిసేపు నవ్వులు

## ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నాం: అమిత్ షా



- కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొన్నాయన్న కేంద్ర హోం మంత్రి
- యువత ఉద్యోగాలు చేసుకుంటోంది, సినిమా హాళ్లు నిండుతున్నాయని వ్యాఖ్య
- గత ప్రభుత్వాలు ఉగ్రవాదం పట్ల మెతకవైఖరిని అనుసరించాయని ఆరోపణ

# అక్రమ మట్టి రవాణా పై చర్యలేవి?..

## ఎన్ ఓ సి లేకుండా మట్టి తవ్వకాలు..




తవ్వకాలు జరిపేటప్పుడు సమాచారం ఇవ్వండి. తహసిల్దార్.

పత్రికల్లో కథనాలు రాసిన చర్యలు శూన్యం..

పొంతన లేని సమాధానాలు చెబుతున్న తహసిల్దార్..

పెద్ద ఎత్తున డబ్బులు చేతిలు మారినట్లు ప్రచారం..




పొన్నూరు మార్చి 21.జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని పెద్దపాలెం గ్రామ శివారు లోఇటీవల అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి పట్టణ ప్రాంతంలో కొత్త వెంచర్లకు మట్టి తోలుతున్నారని బహిరంగంగా పత్రికల్లో ప్రచురించిన స్థానికంగా రెవెన్యూ,పోలీసు శాఖల అధికారులు చర్యలు తీసుకోలేదు. దీంతో అక్రమ మట్టి రవాణా మండల పరిధిలో ఏదో ఒక మూల రోజు తవ్వకాలు జరుపుతూనే ఉన్నారు .పట్టణ ప్రాంతంలో మట్టి తవ్వకాలు తరలిస్తున్న టర్బో లారీలు ఎదేచ్చగా తిరుగుతున్న విచారించి సంబంధిత యజమానులపై చర్యలు తీసుకున్న ధాఖలాలు కనిపించడం లేదు. ఎన్‌ఓసి సర్టిఫికెట్ సంబంధిత శాఖల అధికారుల అనుమతులు లేకుండా పెదపాలెం గ్రామంలో మట్టిని తవ్వి తరలించటం బహిరంగ రహస్యమే. మట్టి మాఫియా రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు యదేచ్చగా టర్బోలారీలతో మట్టి తరలిస్తూ డొంక రోడ్లను ప్రధాన రోడ్లను నాశనం చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెదపాలెం శివారు పంటపొలాలు, దిబ్బలలో మట్టి తవ్వి పెదపాలెం పంట భూములకు సాగునీరు అందిస్తున్న పులగ కాలువ పై తరలిస్తున్నారు. పులగ కాలువ సహజత్వాన్ని కోల్పోయి కాలువ కట్టలు అటు ఇటు కోసుకుపోయి బలహీనపడ్డాయి. దీంతో శివారు భూముల రైతులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ మట్టి రవాణా చేయటం తమకు తెలియదని శివారు పంట భూముల రైతులు ఆరోపిస్తున్నారు. పగటిపూటైతే కట్టడి చేసే వాళ్ళమని రైతులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి పంట



కాలువ బలహీనపడి కట్టలు తెగి తమ పంట భూములు ముంపుకు గురవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి మాఫియా పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. అధిక బరువుతో లారీలు తిరగటం వలన తమ గ్రామంలోని రోడ్లు పూర్తిగా పాడయ్యాయని కసుకరు ప్రజలు ఆరోపించారు.(గత నెలలో మట్టి లారీలను నందూరు గ్రామ ప్రజలు అడ్డుకోవడం గమనార్హం) ఎన్ ఓ సి లేకుండా మట్టిని తవ్వి సాగునీటి కాలువ కట్టలపై అధిక బరువుతో లారీలను తిప్పి కాలువ కట్టలు బలహీనపరిచిన మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని పెదపాలెం గ్రామ రైతులు ముక్తకంఠంతో సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

మట్టి అక్రమ రవాణా పై పొన్నూరు తహసిల్దార్ జియావుల్ హక్ ను మీడియా వివరణ కోరగా మట్టి తవ్వకాలు జరగటం నిజమేనని మా దృష్టికి వచ్చిన వెంటనే విచారించగా అక్కడ వాహనాలు కానీ మట్టి తవ్వకాలు గాని లేవని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో మీడియా ఆశ్చర్య వ్యక్తం చేసింది. ఎన్ ఓ సి లేకుండా భూ యజమాని మట్టి అమ్మకంపై విచారణ చేపట్టకుండా మట్టినీ తరలించిన టర్బో లారీలు పట్టణంలో ఇదేచ్చగా తిరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణ ప్రాంతంలో యదేచ్చగా లారీలు తిరుగుతున్న పోలీసుల చర్యలు ప్రేక్షక పాత్ర గానే మిగిలిపోవడం గమనార్హం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తూ మట్టి, ఇసుక, గ్రావెల్, ఇతర మాఫియా లపై ఉక్కు పాదం మోపి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో పొన్నూరు మండలంలో అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం పై ప్రభుత్వ ఉద్దేశం అపహాస్యమౌతుంది .

## అమెరికా నుంచి హర్యానాకు మరో ఫ్లైట్... ఈ సారి ఎంతమందంటే..?



న్యూఢిల్లీ : అక్రమ మార్గంలో అగ్రరాజ్యంలోకి అడుగుపెట్టిన వారిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ 2.0లో భాగంగా... అక్రమ వలసదారులు కనిపిస్తే చాలు ప్యాక్ చేసి, సైనిక విమానంలో ఎక్కించి, వారి వారి దేశాలకు పంపించేస్తున్నారు అమెరికా అధికారులు. ఈ సమయంలో భారత్ కు మరో విమానం రాబోతోంది!అవును... అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులైన భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక సైనిక విమానంలో భారత్ కు విడతలవారీగా పంపిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో అమెరికా సైనిక విమానం మిగతా..2లో

## కర్ణాటకలో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై ఆరు నెలల పాటు సస్పెన్షన్ వేటు

న్యూఢిల్లీ : కర్ణాటకలో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్ వేటు పడింది. సభా కార్యక్రమాలను అడ్డుకున్నందుకు వారిని సస్పెండ్ చేసినట్లు స్పీకర్ యూటీ ఖాదర్ తెలిపారు. ఆరు నెలల పాటు సస్పెన్షన్‌కు గురైన ప్రతిపక్ష ఎమ్మెల్యేల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ సీఎన్ అశ్వథ్ నారాయణ్ కూడా ఉన్నారు. కర్ణాటకలో మంత్రులు సహా పలువురు ప్రజాప్రతినిధులపై 'హనీ ట్రాప్' ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. అనేక మంది మంత్రులు సహా ముఖ్య నేతలే లక్ష్యంగా ఈ 'హనీ ట్రాప్' కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాన్ని అసెంబ్లీలో బీజేపీ సభ్యులు లేవనెత్తారు. దీంతో సభలో గందరగోళం చెలరేగింది.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం... విద్యాశాఖ మూసివేత... తనదైన శైలిలో మస్క్ ట్వీట్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా విద్యాశాఖనే ఎత్తేశారు. ఈ మేరకు విద్యాశాఖ మూసివేత ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. వైట్‌హౌస్‌లో పాఠశాల విద్యార్థులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యాశాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని, దాని అధికారాలను రాష్ట్రాలకు తిరిగి అప్పగిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, విద్యార్థుల ఫీజు రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ట్రంప్ చర్యను డెమోక్రాట్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది ఆయన తీసుకున్న అత్యంత వినాశకరమైన చర్యలలో ఒకటని వారు అభివర్ణిస్తున్నారు. విద్యాశాఖ అధికారాలను రాష్ట్రాలకు అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ తెలిపారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. ట్రంప్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీ విరమణకు ముందుకొచ్చారు. మిగిలిన సిబ్బందిని తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అవసరానికి మించి ఉన్న సిబ్బందిపై వేటు వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని లిండా మెక్‌మాన్ తెలిపారు. కాగా, విద్యాశాఖ మూసివేతపై ఎలాన్ మస్క్ తనదైన శైలిలో సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు. విద్యాశాఖను ట్రంప్ సమాధి చేశారన్న అర్థం వచ్చేలా ఒక ఫొటోను పంచుకున్నారు.

## జాతీయ గీతాన్ని అగౌరపర్చిన నితీశ్ కుమార్.. తేజస్వీ యాదవ్ మండిపాటు

మొదటి పేజి తరువాయి

జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. 'బీహారీ'గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. 'ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.

## తక్కువ వడ్డీకే రుణాలివ్వండి.. నాబార్డు చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ శుక్రవారం భేటీ అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని సీఎం కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరిన సీఎం.. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్‌లు నిధులు మార్చి 31లోగా ఉపయో గించుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని సీఎం అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతోపాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చి పదిహేను నెలల అవుతున్నా ఆ ఉద్యోగాలు ఎక్కడ...

మొదటి పేజి తరువాయి

శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి పదిహేను నెలల అవుతున్నా ఆ ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు. ఈ ఏడాదైనా ఉద్యోగాలు ఇస్తారని ఎదురుచూసిన వారి ఆశలపై భట్టి విక్రమార్క బకెట్ల కొద్ది నీళ్లు చల్లారని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు అశోక్‌నగర్ చుట్టూ ప్రదక్షిణ చేశారని ధ్వజమెత్తారు. ఉద్యోగాలు ఇచ్చి మాట నిలబెట్టుకుంటామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను పార్టీ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పారని, కానీ నేడు నిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని తెలిపారు. 60 నుంచి 80 శాతం మాత్రమే ఉండే స్థానిక రిజర్వేషన్‌ను 95 శాతానికి సాధించింది కేసీఆరే అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో లక్షా 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల డించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదనే తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. అన్నీ అబద్ధాలే చెబు తున్నారని, ఉద్యోగాలపై ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యో గాలు ఇస్తే, కాంగ్రెస్ నియామక పత్రాలు ఇచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు.

## రోడ్లు లేక మా జిల్లాలో పిల్లనిచ్చే పరిస్థితి లేదు: స్పీకర్ గడ్డం ప్రసాద్

హైదరాబాద్ : తెలంగాణ శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. రోడ్ల నిర్మాణం అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మధ్య గట్టి చర్చ జరిగింది. ఈ క్రమంలో తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు వేశామని హరీశ్‌రావు అన్నారు. దాంతో మధ్యలో కలుగజేసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్... మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. అంతే... స్పీకర్ కౌంటర్‌కు సభలోని సభ్యులందరూ ఒక్కసారిగా పగలబడి నవ్వేశారు. కాంగ్రెస్ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినాదాలు చేయగా... పాత మండలాల ప్రకారం అన్ని మండలాల్లో రోడ్లు వేశామని హరీశ్‌రావు వివరించారు.

## ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నాం: అమిత్ షా



న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కశ్మీర్‌లో ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తెలిపారు. రాజ్యసభలో ఆయన ప్రసంగిస్తూ, యువత ఉద్యోగాలు చేసుకుంటున్నారని, సినిమా హాళ్లు కూడా నిండు తున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రవాదం పట్ల మెతకవైఖరిని అనుసరించాయని ఆయన ఆరోపిం చారు. జమ్ము కశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలని, వాటి వల్ల 92 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే పాలనలో కశ్మీర్‌లో ఉగ్రవాద మరణాలు 70 శాతం తగ్గాయని తెలిపారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం - ఒకే జెం డా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయన్నారు. యురి, పుల్వామా ఘటనలు జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే మెరుపు దాడులు, వైమానిక దాడులతో ఎన్డీయే ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టిగా బదు లిచ్చిం దని ఆయన అన్నారు. 2026 మార్చి 31 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదం విస్తరించకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా..

మొదటి పేజి తరువాయి



అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్య మంత్రి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వర స్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మా ణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశ పెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బందీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.

వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా...

దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయతీగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైందని, అన్నదానం ఒక మహత్తర కార్యక్రమమని సీఎం అభివర్ణించారు. ఇది శాశ్వతంగా జరుగుతుందన్నారు. తాను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని, మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలోనే తనపై 24 క్లేమోర్‌మైన్స్ పేల్చారని తెలిపారు. అన్ని క్లేమోర్స్ పేల్చినా తాను ప్రాణాలతో ఉన్నానంటే దానికి కారణం సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టడమేనని అన్నారు. ఎవరైనా సరే... 24 క్లేమోర్ మైన్స్ పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరని, తాను కేవలం వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికానని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకన్న ఆలయాల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ముందుకొస్తే ఆలయ నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్న చోట్ల ఆలయాలు నిర్మిస్తామని, అందుకోసం ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమని అన్నారు. శ్రీవారి ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను వేరే శాఖలకు బదిలీ చేయడానికి ఆదేశాలిచ్చామన్నారు. ఇతర మతస్థులు ఉంటే ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా చూస్తామన్నారు. ఇతర మత సంస్థల్లోనూ హిందువులు పనిచేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవసేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. తానెప్పుడూ ప్రజాహితం కోసమే పనిచేస్తానని పేర్కొన్నారు. గడిచిన 5 ఏళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని తెలిపారు. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఏడుకొండలను ఆనుకొని ముంతాజ్ హోటల్ కు అప్పట్లో అనుమతిచ్చారని, 20 ఎకరాలు కేటాయించిన ఎకరాలతో పాటు 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు కేటాయింపులను రద్దు చేశామని వెల్లడించారు. ఈ ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదన్నారు సీఎం చంద్రబాబు.

### అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం

తిరుమల వెంకన్న భక్తులకు టీటీడీ అందజేసే అన్నప్రసాద వితరణకు సీఎం కుటుంబం ఒకరోజు అయ్యే ఖర్చును విరాళంగా అందజేసింది. సీఎం మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా రూ.44 లక్షలను టీటిటిడి ఖాతాకు జమ చేసింది. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రం కు చేరుకున్న సీఎం కుటుంబ సభ్యులు అన్నప్రసాదాలు వడ్డించారు. స్వయంగా సీఎం కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. భక్తులతో మాట్లాడి, టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు.

## పురందేశ్వరికి స్థాన చలనం.. ఏపీలో కీలక మార్పు?

అమరావతి : ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి స్థాన చలనం కలగనుందా? అంటే.. బీజేపీ వర్గాల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లోకేంద్రంలోని మంత్రి వర్గంలోకి పురందేశ్వరికి అవకాశం కల్పించనున్నట్టు సమాచారం. ప్రస్తుతం మోడీ మంత్రి వర్గంలో కమ్మలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న చర్చ గత కొన్నాళ్లుగా ఉంది. తద్వారా.. ఆసామాజిక వర్గాన్ని ఆకర్షించాలన్నది కమల నాథుల ప్రయత్నంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పురందేశ్వరికి ఢిల్లీలో పదవి ఖాయమన్నది రాష్ట్ర పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. దీంతో ప్రస్తుతం ఆమె చూస్తున్న ఏపీ బీజేపీ చీఫ్ పదవి ఖాళీ కానుంది. వాస్తవానికి రెండేళ్లపైగానే పురందేశ్వరి ఈ పదవిలో ఉన్నారు. నిబంధనల మేరకు.. ఇప్పుడు ఆ పదవిని మార్చే దిశగా అడుగులు పడుతు న్నాయి. దీంతో ఏపీ చీఫ్ పదవి కోసం సామాజిక వర్గాల వారీగా నాయకులు కర్చీఫ్‌లు వేసేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికి వరకు ప్రాతినిధ్యం వహించిన కోస్తా జిల్లాల నుంచి కాకుండా.. రాయలసీమ లేక ఉత్తరాంధ్ర నాయకులకు అవకాశం ఇవ్వాలని పార్టీలో బలంగా వినిపిస్తున్న డిమాండ్. ఇదేసమయంలో సామాజిక వర్గాల వారీగా కూడా బలమైన కసరత్తే జరుగుతోంది. రాయలసీమలో బలిజ సామాజిక వర్గం నుంచి కోలా ఆనంద్, రెడ్డి సామాజిక వర్గం నుంచి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు ఎమ్మెల్యే)లు బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర బీసీ నేత, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరుకూడా పరిశీలనలో ఉన్నట్టు పార్టీ అంతర్గత సమాచారం. ఇవన్నీ కాదని... ఆర్థిక పరిపుష్ఠి ఉన్న విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే కమ్మ వర్గానికి చెందిన సుజనా చౌదరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లలో ఒకరికి ఈసారి అవకాశం రావచ్చని మరో వాదన కూడా హల్చల్ చేస్తోంది. మరోవైపు.. ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండడంతోపాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి బీజేపీలో అత్యంత ప్రభావశీలి అయిన సోము వీర్రాజు కూడా.. తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో ఈయన ఒకసారి ఏపీ బీజేపీకి చీఫ్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే.

## అమెరికా నుంచి హర్యానాకు మరో ఫ్లైట్... ఈ సారి ఎంతమందంటే..?

మొదటి పేజి తరువాయి



హర్యానాలో ల్యాండ్ అవుతోంది. ఈ సమయంలో తాజాగా అక్రమ వలసలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. లిఖితపూర్వక సమాధానమిచ్చింది. ఇందులో భాగంగా... అమెరికాలో చట్టవ్యతిరేకంగా నివాసం ఉంటున్న వారిలో మరో 295 మంది భారతీయులు త్వరలో స్వదేశానికి రానున్నారని.. ఈ మేరకు సంబంధిత ఏజెన్సీలు వారి వారి వివరాలను పరిశీలిస్తున్నాయని విదేశాంగశాఖ పేర్కొంది. ఇదే సమయంలో... అమెరికా నుంచి భారత్ కు పంపబడుతోన వలసదారుల పట్ల అక్కడి అధికారులు వ్యవహరించిన తీరుపైనా కేంద్రం స్పందించింది. ఫిబ్రవరి 5న తొలిసారి భారత్ కు పంపించిన అక్రమ వలసదారుల చేతులు, కాళ్లకు సంకెళ్లు వేయడం, గొలుసులతో కట్టిన విషయాన్ని లేవనెత్తినట్లు తెలిపింది. దీనికి అమెరికా కూడా సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించింది. ఇదే సమయంలో... ఫిబ్రవరి 5న జరిగిన చర్య వల్ల భారత్ నుంచి వినిపించిన ఆందోళన తర్వాత ఫిబ్రవరి 15, 16 తేదీల్లో పంపించిన వలసదారుల్లో మహిళలు, చిన్నరులకు సంకెళ్లు వేయలేదని అమెరికా ధృవీకరించిందని.. అదేవిధంగా... స్వదేశానికి చేరుకున్న వలసదారులతో చర్చించి మన అధికారులు కూడా దీన్ని కన్ ఫాం చేసుకున్నారని తెలిపింది. కాగా... ఈ ఏడాది ఫిబ్రవరి 5 నుంచి సుమారు 388 మంది భారతదేశ అక్రమ వలసదారులను అమెరికా సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. వీరిలో అత్యధికంగా పంజాబ్ వాసులు 40% మంది.. హర్యానాకు చెందినవారు 34% మంది ఉన్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో త్వరలో మరో 295 మంది రానున్నారని కేంద్రం తెలిపింది.

## మూసీ ప్రక్షాళన, తాగునీటి కోసం నిధులు కేటాయించండి

### - కేంద్రాన్ని కోరిన ఎంపీ ఈటల



హైదరాబాద్ : మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్రం నుంచి నిధులు కేటాయించాలని మాల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో%ౌ% నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హైదరాబాద్ నగరంలో వేగవంతమైన పట్టణ విస్తరణతో పాటు జనాభా పెరిగిపోతోందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్ర ప్రభుత్వం%ౌ% స్మార్ట్ సిటీస్, అమృత్ పథకాల కింద నిధులు కేటాయించటం ఎంతో ప్రశంసనీయమైనదన్నారు. శుక్రవారం లోక్ సభలో మాట్లాడిన ఈటల% జల్ శక్తి మంత్రిత్వ శాఖకు గ్రాంట్లకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. నిధులు కేటాయించండి - లోక్ సభలో ఎంపీ ఈటల దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మాల్కాజ్ గిరిలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని ఈటల చెప్పారు. ఇలాంటి పరిస్థితుల మధ్య ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పలు రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో ఎంతో మంది స్థిరపడి ఉన్నారని గుర్తు చేశారు. వేగవంతంగా పట్టణీకరణ జరుగుతుండటంతో%ౌ% పారిశుద్ధ్య పనులు, తాగునీటి సౌకర్యాలను కల్పించటంలో అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య ప్రాజెక్టులకు, తాగునీటి సౌకర్యాలకు కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. "హైదరాబాద్‌లోని సరస్సులు మురుగునీటితో కలుషితం కావడం వల్ల నగరం పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకప్పుడు ఈ నగరాన్ని సరస్సుల నగరం అని పిలిచేవారు. హుస్సేన్ సాగర్‌తో సహా దాని నీటి వనరులు అన్ని మురుగునీటి ప్రవాహాల కారణంగా కలుషితమయ్యాయి. దీంతో జీవవైవిధ్యం పూర్తిగా దెబ్బతింది. కలుషితమైన నీరు బయటకు రావడంతో పాటు భూగర్భ జలాలు కూడా కాలుష్యమవుతున్నాయి. ఇలాంటి నీటి ద్వారా వ్యాధులు కూడా సంక్రమిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి" అని ఎంపీ ఈటల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. "ఈ సరస్సులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. మురుగునీటిని మళ్లించటంతో పాటు మురుగునీటి శుద్ధి కేంద్రాలను బలోపేతం చేసే కార్యక్రమాలకు నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. శుద్ధి చేయని మురుగునీటిని సరస్సుల నుంచి దూరంగా మళ్లించాల్సి ఉంది. ఒకప్పుడు హైదరాబాద్ ప్రాంతానికి మూసీ జీవనదిగా ఉండేది. ఇప్పుడు విషపూరిత వ్యర్థాలు, శుద్ధి చేయని మురుగునీటి ప్రవాహాల కారణంగా తీవ్రమైన పర్యావరణ మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. జలశక్తి మంత్రిత్వ శాఖ తగినంత నిధులను కేటాయించి%ౌ% మూసీ నది వెంబడి ఉన్న మురుగునీటి శుద్ధి కర్మాగారాలను (%ట్యూ%లు) మెరుగుపరచాల్సిన అవసరం ఉంది"అని ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. "పర్యావరణ స్థిరత్వం, భూగర్భ జలాల పునరుద్ధరణ, హైదరాబాద్ నివాసితుల శ్రేయస్సు కోసం మూసీ నది చాలా అవసరం. అందువల్ల ఈ విషయంలో కేంద్ర జల మంత్రిత్వశాఖ ప్రత్యేక దృష్టి పెట్టి%ౌ%. త్వరితగతిన చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది. అవసరమైన నిధుల కేటాయింపు కోసం ఈ విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని కోరుతున్నాను" అని ఎంపీ ఈటల రాజేందర్ లోక్ సభలో ప్రసంగించారు.

# కేటీఆర్ పాదయాత్రకు ముహూర్తం ఫిక్స్ బీఆర్ఎస్ టార్గెట్ ఏంటి...?

హైదరాబాద్ : తెలంగాణలో అధికార మార్పిడి తర్వాత రాజకీయాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా.. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రతిపక్ష స్థానంలో ఉంది. దాదాపు 15 నెలల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ పార్టీ%ౌ% అంశాలవారీగా పోరాటం చేస్తూ వస్తోంది. ఆరు నెలల వరకు వేచి చూసిన ఆ పార్టీ నాయకత్వం%ౌ% ఆ తర్వాత స్పీడ్ పెంచేసింది. హైడ్రా బాధితుల మొదలుకొని%ౌ% లగచర్ల వరకు బాధితులకు అండగా ఉంటూనే.. క్షేత్రస్థాయిలో దూకుడు పెంచే పనిలో పడింది.

ప్రతిపక్షంలో బీఆర్ఎస్ దూకుడు%ౌ.

అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రతిపక్ష పాత్రను సమర్ధవంతంగా పోషిస్తున్నామన్న సందేశాన్ని పార్టీ శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలకు చెప్పే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోంది. ఇక ఆ పార్టీలో కేసీఆర్ తర్వాత కీలక నేతలుగా ఉన్న హరీశ్ రావ్, కేటీఆర్ ఈ విషయంలో దూకుడుగా ముందు కెళ్తున్నారు. ఒకరు కాకపోతే మరో కరు అన్నట్లు.. సర్కార్ వైఫ ల్యాలను ఎండగట్టే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారు. తాజాగా జరు గుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనూ ఇదే తంతును కొనసాగిస్తున్నారు.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్ర స్తుతం ప్రతిపక్ష స్థానం లో ఉంది. అయితే వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలి చి.. పవర్ లోకి రావాలని చూస్తోంది. ఇందుకోసం ఇప్పట్నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకునే పనిలో పడింది. ఈసారి జరిగే రజతోత్సవ(పార్టీ ఆవిర్భావ) వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయించింది. వరంగల్ వేదికగా లక్షలాది మందితో సభను నిర్వహించి... కేడర్ లో సరికొత్త జోష్ ను తీసుకురావాలని భావిస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ సూచనల మేరకు జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలను కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్%ౌ%. గురువారం సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ను తిరిగి అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా పని



చేయబోతున్నామని చెప్పారు. వచ్చే ఏడాదిలో పాదయాత్ర చేస్తానని కీలక ప్రకటన చేశారు. తెలుగు రాజకీయాల్లో పాదయాత్రలకు మంచి గుర్తింపు ఉంది. నాటి వైఎస్ఆర్ నుంచి నేటి రేవంత్ రెడ్డి వరకు ఈ లిస్ట్ లో ఉన్నారు. అంతేకాదు%ౌ% పాదయాత్ర ద్వారా పార్టీని నిలబెట్టుకోవటమే కాదు.. కుర్చీని కూడా కైవసం చేసుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వేళ తెలంగాణలో రేవంత్ రెడ్డి, భట్టి పాదయాత్ర చేయగా%ౌ% ఏపీలో నారా లోకేశ్ సుదీర్ఘమైన పాదయాత్రను చేపట్టారు. అటు టీడీపీ అధికారంలోకి వస్తే%ౌ% తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించింది. అయితే తాజాగా కేటీఆర్ చేసిన పాదయాత్ర ప్రకటన కూడా ఆసక్తికరంగా మారింది.

### కేటీఆర్ పాదయాత్ర.. టార్గెట్ ఫిక్స్...

వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతుందని క్లియర్ కట్ గా చెప్పేశారు. వచ్చే ఏడాది నాటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోతుంది. ఇప్పటికే అంశాలవారీగా పోరాడుతున్న బీఆర్ఎస్%ౌ%. వచ్చే ఏడాది నాటికి గేర్ మార్చే అవకాశం ఉంటుంది. ఇందులో భాగంగానే.. కేటీఆర్ పాదయాత్ర ద్వారా జనాల్లోకి వెళ్లే ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ పాలనలో చేసిన పనులతో పాటు కాంగ్రెస్ వైఫల్యాలను జనాల్లోకి తీసుకెళ్లాలని గులాబీ పార్టీ నాయకత్వం చూస్తోంది. తద్వారా పార్టీకి మైలేజ్ రావటంతో పాటు ఎన్నికల ఏడాది నాటికి గ్రౌండ్ లో పూర్తిస్థాయిలో బలపడాలని వ్యూహాలు పన్నుతోంది. వీటన్నింటిని క్రోడీకరించుకునే... కేటీఆర్ రంగంలోకి దింపేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్.. అన్నీతానై నడిపిస్తున్నారు. నేరుగా కేసీఆర్ గ్రౌండ్ లోకి దిగనప్పటికీ%ౌ% ఆయన సూచనల మేరకు నేతలంతా నడుచుకుంటున్నారు. అయితే కేటీఆర్ పాదయాత్ర ద్వారా...ప్రజల్లో బీఆర్ఎస్ పై మరింత సానుభూతి పెరుగుతుందన్న విశ్వాసాన్ని ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో సునాయసంగా విజయం సాధించి... మళ్లీ అధికారంలోకి వస్తామని చెబుతున్నారు. గత పదేళ్ల పాలనలో ఐటీ మంత్రిగా పేరు సంపాదించుకున్న కేటీఆర్%ౌ% పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తే ఆయన స్టేచర్ మరింత పెరిగే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు, విశ్లేషణలు పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి.

# నేడు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. గ్రామాల్లో మత్తు పదార్థాలు రానీయకుండా అరికట్టాలని ఎటపాక సిఐ కన్నప్ప రాజు



ఎటపాక, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజుజిల్లా , ఎటపాకమండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ కూడలి లో గురువారం సాయంత్రం మత్తు పదార్థాలు వాడితే కలిగే నష్టాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలలో ఒకటైన గంజాయికి దూరంగా ఉండాలని ఎటపాక మండలం సీఐ కన్నప్ప రాజు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు. గంజాయి రహితం చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు.గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రంబాల నాగేశ్వరరావు, కణితి మధు,సోందే రమేష్,ఉండేటి.వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ స్టేట్ ఇన్చార్జి యాంటీ కరప్షన్ క్రైమ్ కంట్రోల్ సెల్ గా నియమితులైన షేక్ మొహమ్మద్ షాకీర్



శింగనమల/ జనం న్యూస్: పులివెందులకు చెందిన షేక్ మహమ్మద్ షాకీర్ నీ ఏపీ స్టేట్ ఇన్చార్జి యాంటి కరప్షన్ క్రైమ్ కంట్రోల్ సెల్ గా ఏ ఐ హెచ్ ఆర్ పి కౌన్సిల్ జాతీయ చైర్మన్ సిరాజుద్దిన్ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ షాకీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను దుర్వినియోగం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటానని, ఎక్కడా కూడా మానవ హక్కులకు భంగం కలగకుండా చూసే భాధ్యత తమ పైన ఉందని, తాను మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేస్తానని మీడియా కి తెలిపారు. అలాగే పేదలకు రాజ్యాంగం పొందుపరిచిన హక్కుల గురించి అవగాహన సదస్సులు పెట్టి ప్రజల్లో మానవ హక్కుల గురించి అవగాహన వచ్చేలా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం ఈ పదవి కల్పించిన జాతీయ ఛైర్మన్ షేక్ సిరాజుద్దిన్ కు షేక్ మహమ్మద్ షేకీర్ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.

# టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ కౌలుట్లయ్య



శింగనమల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న టెన్త్ పబ్లిక్ పరీక్షా కేంద్రాలను శింగనమల సీఐ కౌలుట్లయ్య తనిఖీ చేశారు.జెడ్పీహెచ్ స్కూల్ ,ప్రభుత్వ జూనియర్ కళాశాల,కెజిబివి పాఠశాలల వద్ద పది పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు ,ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలియజేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చితంబరయ్య,సిబ్బంది రాజేష్ , అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ - ఉద్యోగ అవకాశం




నార్పల ( జనం రిపోర్టర్ ) : : మండల కేంద్రంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రంఏర్పాటు చేయడం జరిగింది. నైపుణ్యశిక్షణ కేంద్రం యందు చదువు పూర్తి చేసినా లేదా మద్యలో చదువు ఆపివేసిన నిరుద్యోగ యువతీ యువకులకు వారి నైపుణ్యాలకు తగిన విధంగా కావలసిన అంశాల యందు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం యందు 1) డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ , 2). ఫిట్టర్ - మెకానికల్ అసెంబ్లీ, 3). బాటరీ సిస్టం రిపేర్ టెక్నీషియన్ కోర్స్ ల యందు 3 నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ తో పాటు ప్రముఖ కంపెనీ ల యందు ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ . డేవిడ్ తెలియజేసారు. ఈ ఉద్యోగాలకు పదవ తరగతి ఆ పైన చదివిన వారు అర్హులు. ఆసక్తి గల వారు ఈ 9010039901 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# నెహ్రూ నగర్ రైల్వే గేటు వద్ద కొత్తపేట ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసిన కొత్తపేట పోలీస్ లు.




గుంటూరు(జనం రిపోర్టర్)గుంటూరు పట్టణం నెహ్రూ నగర్ రైల్వే గేటు వద్ద సాయంత్రం సమయం లో కొత్తపేట వీరయ్య చౌదరి గారి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాలను ముమ్మర తనిఖీ లు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరియు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులకు చలానాలు రాసి రెండవసారి ఇలా జరిగితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలను నడపటం వలన ద్విచక్ర వాహనదారులకు కాకుండా మరియు రోడ్ల పైన వెళ్లే వాహనదారులకు, కాలినడకన ప్రయాణించే వ్యక్తులకు జరిగే ప్రమాదాలను వివరించి మద్యం సేవించి వాహనాలను ఎవరైనా నడిపితే వారి పైన చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ తనిఖీలలో రమేష హనుమంతరావు, తరంగణి,హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర రావు, మరియు కానిస్టేబుల్ శ్రీనివాసరావు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్పల లో అంగన్వాడి టీచర్లకు పోషణ్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమాలు





నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు సిడిపిఓ భారతి ఆధ్వర్యంలో, ముఖ్య అతిధులుగా లు కిష్టప్ప, నారపరెడ్డి, సూపర్వైజర్స్ సునాలిని, రాజమణి జ్యోతి ప్రజ్వలన చేసి పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాలు నేటి నుంచి మూడు రోజులపాటు కొనసాగుతాయని సిడిపిఓ భారతి తెలిపారు. పోషణ్ బి పడాయి బి కార్యక్రమాన్ని మొదటగా ఢీల్లీ లో 2023వ సంవత్సరం లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించారని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నాణ్యమైన బాల్య అభివృద్ధి, సంరక్షణ మరియు విద్య ను పెంపొందింప చేయడమని, నా పిల్లల యొక్క వయసు గ్రూపుకు సంబంధించి స్థూల కండరాలు, సూక్ష్మ కండరాల అభివృద్ధికి ఉపయోగపడే విద్యని అంగన్వాడి సెంటర్లలో ఎలా బోధించాలనే దాని గురించి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిడిపిఓ భారతి తెలిపారు. శిక్షణ కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 9:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లందరూ హాజరయ్యారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఇళ్ల స్థలాల సాధన







పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకానిసిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గం, ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పెదకాకాని సెంటర్లో గల సిపిఐ కార్యాలయము వద్ద గురువారం నీవేషణ స్థలాల కోసం అర్జీలు వ్రాయటం జరిగింది.పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాటి భారత కమిటీ సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. , ఈ రాసిన అర్జీలు అన్ని పెదకాకాని మండల తహశీల్దార్ కార్యాలయం లో 21వ తేదీ నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అర్హులైన ఇండ్ల స్థలాల లబ్దిదారులతో అర్జీలను అందించడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి డేవిడ్ రాజు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం హనుమంతరావు జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, నగర కార్యదర్శి రాహుల్ అంజిబాబు, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు, జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, కేతినేని అగస్టిన్ ,దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు , జంగాల చైతన్య మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వేసి మోటర్ బిగించిన ఆర్డీటీ సంస్థ... మోటార్ కి కరెంటు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం..!



సింగనమల ( జనం రిపోర్టర్ ) : 100 గజాల విద్యుత్ లైన్ కోసం 100 రోజుల నుండి నిరీక్షణ...!శింగనమల మండలం చక్రాయపేట పంచాయతీలోని శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమకు తాగునీటి సమస్య ఉందని అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన స్పందించకపోవడంతో చివరకు తాము ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు తెలపడంతో స్పందించిన ఆర్డిటి స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఎస్సీ కాలనీలో బోరు వేయించి మోటార్ బిగించడం జరిగిందని కాలనీ వాసులు మునెమ్మ, నందినేశ్వరి,పెద్దక్క, లక్ష్మీదేవి,మాధవి,శిరిషా,సుహాసిని,అంకాలమ్మ,సన్ననాగప్ప,చిన్న పెద్దన్న, బాలనాగన్న, చిన్న ఎర్రప్ప,చిన్న పుల్లన్న,ఎర్రనాగప్ప, లక్ష్మినారాయణలు తెలియజేశారు.మోటార్ కు వంద గజాల విద్యుత్ వైరు సప్లై చేయక పోవడంతో తమ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము కిలోమీటర్ దూరంలో వెళుతున్న చెరువు పెద్ద కాలువ నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వక పోవడం అంటే ఇదేనేమో అంటున్నారు శివపురం ఎస్సీ కాలనీ వాసులు .ఆర్డీటీ సంస్థ వారు అంత ఖర్చు చేసి బోరు వేయించి మోటారు బిగిస్తే మరి ప్రభుత్వం అధికారులు కనీసం విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేక పోవడం బాధకరమని వారు తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు మార్చి 28న చలో ఢిల్లీ తరలిరండి





పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఏపీ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) భవన మరియు నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆలిండియా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ పిలుపుమేరకు మార్చి 28 న ఢిల్లీ లో జరిగే ధర్నాకు రాష్ట్రంలోని భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,పెదకాకాని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 ను అమలు చేయడంలో వివిధ రాష్ట్రాల్లో చాలా లోపలలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిదులను దారి మళ్లించి కార్మికులకు తీవ్ర నష్టం కలిగించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమ బోర్డు ను అమలు చేస్తామని ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న 46 వేల క్లైములకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు సమస్య పరిష్కారం కొరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు కార్మిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ బోర్డు ద్వారా స్కీములు అమలు చేయాలని, ప్రభుత్వ ఇతర ప్రైవేట్ నిర్మాణ రంగ సంస్థల నుండి 2%సెస్సు వసూలు చేయుటకు చర్యలు చేపట్టాలని, గతంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను కార్మిక ప్రయోజనాలకు మాత్రమే ఖర్చు పెట్టాలని, డిమాండ్ చేశారు సహా అన్ని కేంద్ర కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో %దీూజఔ% బోర్డును ఏర్పాటు చేయాలని,సెస్ వసూలును 1శాతం నుండి 2 శాతానికి పెంచాలి.నిర్మాణరంగ కార్మికులకు సదుపాయం కల్పించి దీనికై చెల్లించాల్సిన రుసుమును పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలి. కేంద్ర చట్టం 281ఏ ప్రకారం పండుగ అడ్వాన్స్ చెల్లించి. భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బొట్టు శ్రీనివాసరావు ఓగ్గు కోటేశ్వరరావు దానబోయిన సాంబశివరావు ఆత్మకూరి రామ్మూర్తి కట్టెబోయిన శ్రీనివాసరావు సైకిల్ సురేష్ పమిడిమల్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పెదకాకాని వద్ద రైలు కింద పడి వ్యక్తి మృతి



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని సమీపంలో సుందరయ్య కాలనీ వెనకాల రైల్వే ట్రాక్ పైన పడి ఉన్న మృతదేహంపెదకాకాని వద్ద రైలు కిందపడి వ్యక్తి మృతి. మృతుడు పెదకాకాని సుందరయ్య కాలనీకి చెందిన పంది గోపికృష్ణ గా గుర్తింపు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు..

# ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం

పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పెదకాకాని






మండలంలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరికీ మూడు సెంట్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పెదకాకాని మండల సమితి ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంటు పల్లెల్లో మూడు సెంట్లు స్థామని ప్రకటించి 9 నెలలు అవుతున్న ఇంతవరకు పట్టించుకోవడంలేదని వెంటనే నెలరోజుల్లో పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నివేసిన స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో పేద ప్రజల ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాహాసిల్దార్ కృష్ణా కాంత్ కి అర్జీలు సమర్పించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, జిల్లా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, పెదకాకాని గ్రామ సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిడ్రాజు, వెనిగండ్ల కార్యదర్శి బుల్ల బాబురావు, నంబూరు కార్యదర్శి కూసం నాగిరెడ్డి, రామిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, రెంటాల మోజస్, బాబు,దేవి,ప్రియాంక, అర్జీదారులు పాల్గొన్నారు.

# ముప్పై యేళ్ళ పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవ ఆమోదం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ): ఎస్సీ వర్గీకరణ కొరకు 30 సంవత్సరాలుగా అలుపెరుగని సుదీర్ఘ పోరాట చేస్తున్న తరుణంలో నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవ ఆమోదం తెలపడం పై పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు గురువారం రోజున చొప్పదండి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ తడగొండ శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకురాలు గజ్జల రాజేశ్వరి మాదిగ, చొప్పదండి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిపెల్లి నరేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు చిలుక దేవయ్య మాదిగ, చొప్పదండి మండల కళాకారుల అధ్యక్షులు మేకల అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

## ఈద్గా మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కమీషనరకు వినతి



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): రంజాన్ పండుగ సందర్భంగాలి ఈద్గా మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేయాలని అమరశింత పట్టణ ముస్లిం కమిటీ సోదరులు శుక్రవారం కమిషనర్ రవి బాబుకు విజ్ఞప్తి చేశారు. పవిత్ర రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) సందర్భంగా ముస్లింలు నమాజు చేసే ఈద్గా వద్ద టెంటు సౌకర్యం పారిశుద్ధ్య పనులు చేయాలని ఈద్గా పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని మరియు త్రాగునీటి వసతి కల్పించాలని పట్టణంలో ఉండే మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ముస్లింలు అధికంగా ఉండే ఒకటవ మూడో వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వీధి దీపాలు వేయాలని పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ సభ్యులు అన్సర్, ఆశ్వక్, ఖాసిం, అక్బర్ సిద్ధిక్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి హసన్పర్తి పీహెచ్ సి ముందు ఆశా వర్కర్ల దేశ వ్యాప్త నిరసన



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ):కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు ఎన్ హెచ్ ఎం బడ్జెట్ ను పెంచాలని, ఆశా వర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000/- లు తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ రోజు మార్చ్ 21న ఆశా యూనియన్ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమ%శీ% ఈరోజు హసన్ పర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు అరగంట పాటు ధర్న చేయడం చేశారు అనంతరం మెడికల్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కు కేంద్ర బడ్జెట్లో నిధులను తగ్గించారని దానిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఆశా వర్కర్లు గ్రామీణ స్థాయిలో పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు వారికి ప్రభుత్వం ప్రయాణ ఖర్చులను అందించాలని అందుకోసం టూవీలర్ స్కూటర్లను అందించాలని ప్రజలకు నాణ్యమైన మందులు ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు ఆశాలకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం ఇచ్చి ఉద్యోగ భద్రతను కల్పించాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పుల్లా అశోక్,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ రాజేశ్వరి,డి. నవమణి, శోభ వి. శైలజ సరిత ఎన్ రజిత, విజయ కుమారి, బొక్క సునీత లతోపాటు ఆశాలు పాల్గొన్నారు

## తండ్రి మరణించిన బాధ్యతగ పదోతరగతి పరీక్షకు హాజరైన కుమారుడు-రెడ్డి పోగుల ప్రకాష్ రాజ్





హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ ఎల్లాపూర్ ఇందిరా కాలనీ కి చెందిన టీ. జీ. ఎస్. ఆర్టీసీ డ్రైవర్ రెడ్డి పోగుల రాజు 44 సంవత్సరాలు ఎంప్లాయ్ నెంబర్ 653657.రాజుకు తల్లి పాపమ్మ ,భార్య అరుణ,పెద్ద కుమారుడు ధనుష్ 22 సంవత్సరాలు.డిగ్రీ కంప్లీట్ చేసినాడు కూతురు దీక్షిత. 20 సంవత్సరాలుడిగ్రీ చదువు తుంది ప్రకాష్ రాజ్ 15 సంవత్సరాలు ఈరోజు పదవ తరగతి చదువుతున్న ఇంత దుఃఖ సాగరంలో పరీక్షకు హాజరైనాడు అదే సమయంలో. టీ.జీ.ఎస్,ఆర్టీసీ డిపో. మేనేజర్.హిందూ వెంట డిప్యూటీ.సూపరిండెంట్ గంట రవి, రెడ్డిరాజు కుటుంబాన్ని ఓదార్చి ఆ కుటుంబానికి 30 వేల రూపాయలు దాన సంస్కరణల కోసం అందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ అన్ని అందేలా అలాగే కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పిస్తామని తెలియజేశారు

# అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత పిడిఎస్ యు నాయకుల అరెస్ట్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 21 / ( జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగానికి 15% బడ్జెట్ కేటాయించాలని శుక్రవారం అసెంబ్లీ ముట్టడి నిర్వహించిన పిడిఎస్ యు నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు బడ్జెట్లో విద్యా రంగానికి 15% పెడతానని హామీ ఇచ్చి 7.57% కేటాయించాడాన్ని , అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడానికి నిరసిస్తూ, ఓయూలో నిరసన తెలుపద్దని సర్కులర్ ని విడుదల చేయడాని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి కి నాయకులు పిలుపునిచ్చారు. తక్షణమే విద్యారంగ సమస్యను పరిష్కరించి విద్యాశాఖ మంత్రిని నియమించి బడ్జెట్లో 15% కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న 8000 స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న విద్యార్థుల నాయకులపై పోలీసుల దాడి చేసి, అరెస్ట్ చేసి కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ ని తరలించడాని విద్యార్థి సంఘాల నాయకుడు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## గోదావరిఖని 1- టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి....

### రామగుండం సిపి,గోదావరిఖని ఏసీపి లు తక్షణమే స్పందించాలి....

### వరుస ఘటనలు జరుగుతున్న మారని దురుసు ప్రవర్తన....

### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం....



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:మార్చ్ 21. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖని వన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... బాధితుల పక్షాన సమస్య ఉందని సీఐ దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరించకుండా అసభ్యకరమైన పదజాలంతో తిడుతూ, నువ్వు ఎవడు, నువ్వు ఎందుకు వచ్చావు, నీ సమస్యనా...? నీకు ఏం అవసరం, సమస్యను పరిష్కరించం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ, అతనిని గింటేయండి అంటూ, నా అసలైన రూపం నీకు తెలువదు అంటూ హెచ్చరిస్తూ, బాధితుల సమస్యలను పరిష్కరించని, ఇష్టానుసారంగా ప్రవర్తించే సీఐ ని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న టిఆర్ఎస్ మహిళా కార్పోరేటర్స్ నాయకుల పై, యువ న్యాయవాది పై , దురుసుగా ప్రవర్తించిన ఘటన మరువకముందే మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం చేస్తున్నాడని, బాధితుల సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులే తన లక్ష్యంగా పెట్టుకొని , బాధితుల పక్షాన వెళ్ళిన ప్రతి ఒక్కరితో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆయన వాపోయారు. బాధితులతో సరిగ్గా మాట్లాడని, మానసిక పరిస్థితి బాగులేని సీఐని సైకాలజిస్ట్ కి చూపించాలని,గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఎచ్.ఓ కి సిఐ అనర్హుడాని ఆయన అన్నారు. బాధితుల పక్షాన వెళ్లిన ప్రతి ఒక్కరితో అసభ్యకరమైన పదజాలంతో,దురుసుగా ప్రవర్తిస్తున్న సిఐ పై రామగుండం సిపి,గోదావరిఖని ఏసీపి లు తక్షణమే చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరిస్తూన్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి శనిగారపు చంద్రశేఖర్,ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్, సాంగే రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహావీరులకు జోహార్లు - ఏఐఎస్ఎఫ్, ఏఐవై ఎఫ్

### విప్లవవీరుల త్యాగం మరువం



వేలేరుపాడు: ( జనం రిపోర్టర్ ): అఖిల భారత విద్యార్థి సమాఖ్య (, అఖిల భారత యువజన సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బందం, నాగేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు మాట్లాడుతూ 23 సంవత్సరాల అతి పిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సు ఖ్దేవ్ ఉరికొయ్యలని ముద్దాడిన విప్లవ వీరుల యొక్క 94వ వర్ధంతి ఈ నెల 23వ తేదీన ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంగాల గంగరాజు నాయకులు మచ్చా చందర్రావు తదితరులు పాల్గొన్నారు

# మొదటిరోజు పది పరీక్షలు ప్రశాంతం



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ): పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ భాస్కర్ సింగ్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభమైన పరీక్షలు 12 గంటల వరకు కొనసాగినట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరై విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో మొత్తం రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లా పరిషత్ హై స్కూల్ లో డి ఎం ఆర్ ఎం పాఠశాలలో మొత్తం 250 3 మంది పరీక్షలకు హాజరు కావాల్సిందిగా 252 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. డిఎంఆర్ పాఠశాలలో ఒకరు పరీక్షకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.



# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు పై డిఎస్పి విచారణ



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి / ( జనం రిపోర్టర్ ): మునిసిపల్ కమిషనర్ రవిబాబు తనపై అమరచింత మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి కులం పేరుతో దూషించారని ఈనెల 18న రవిబాబు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్థానిక సమస్యలపై కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈనెల 18వ తేదీన సిపిఎం మండల కార్యదర్శి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి కమిషనర్ తో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో తనపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా విధులకు ఆటంకం కలిగించి కులం పేరుతో దూషించాడని రవి బాబు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం డిఎస్పి వెంకటేశ్వర్లు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది మేనేజర్ వార్డ్ ఆఫీసర్స్ విడివిడిగా విచారణ జరిపారు. అంతకుముందు ఐదో వార్డులో మున్సిపల్ మేనేజర్ వార్డ్ ఆఫీసర్ దురుసుగా ప్రవర్తించారని సిపిఎం నాయకులు వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇరువురు ఫిర్యాదుల స్వీకరించిన పోలీసులు దీనిపై విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలోనే డిఎస్పి వెంకటేశ్వర్లు కమిషనర్ ఫిర్యాదు పై విచారణ చేపట్టారు.



## మహిళలు, చిన్నారుల భద్రత కోసం

### రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శక్తి యాప్‌ను రూపొందించింది

### ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి ప్లే స్టోర్‌లో ప్రతీ మహిళ, చిన్నారులు డౌన్‌లోడ్ చేసుకుని తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోండి గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసింది ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ): అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం నందిగామ పట్టణం లోని కమ్మ హాస్టల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడకు విచ్చేసిన మహిళలకు, విద్యార్థినులకు శక్తి యాప్‌పై ఏసీపీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా, మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ అని తెలిపారు. హోం మంత్రి పదవిని ఒక మహిళకు ఇవ్వడంలో చంద్రబాబు మహిళా పక్షపాతి అని చెప్పకనే చెబుతుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మహిళలు ఏ విధంగా అవమానించబడ్డారో, ఎన్ని విధాలుగా మహిళలపై దాడులు జరిగాయి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ లో కాల్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చూస్తారని తెలిపారు.



## సమీకృత పంట కుంటల ప్రాధాన్యాన్ని చాటిచెప్పండి

### : వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి

### : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ( జనం రిపోర్టర్ ): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు. రోజువారీ సగటు వేతనం రూ. 300 వచ్చేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న సమీకృత పంట కుంటలు, వివిధ పనులపైనా మార్గనిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బందిలేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని.. ఈ సమీకృత పంట కుంటల లాభాలను రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)



# ప్రశాంతంగా ముగిసిన వేలం పాట





నార్పల: ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో గల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించినవేలంపాట ప్రశాంతంగా ముగిసినది. ఈ వేలంపాట కార్యక్రమం మేజర్ పంచాయతీ సర్పంచ్ మన్నీల సుప్రియ అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో నిర్వహింపగా, డి ఎల్ పి ఓ విజయ్ కుమార్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి శైలజ రాణి ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ విజయ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి పన్నులను, కొళాయి పన్నులను చెల్లించి పంచాయితీ ఆదాయ వనరులను పెంచాలని కోరారు. వేలంపాట ద్వారా వచ్చే నిధులను పంచాయతీ అభివృద్ధి పనులకు ఉపయోగిస్తారని తెలిపారు.వేలం పాటలో వారపు సంతను చెలమకూరి కొండన్న 3,32,500 రూపాయలకు దక్కించుకోగా, బస్టాండ్ ను పులి రాజు 4,83,000 రూపాయలకు దక్కించుకోగా, మూత్రశాలలు మరియు మరుగుదొడ్ల వేలం పాటను ఎరుకల సుంకన్న 1,20,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ వేలంపాట కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ఎస్సై సాగర్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు, వార్డ్ మెంబర్ కొత్త మిద్దె నాగభూషణ, జూనియర్ అసిస్టెంట్ పెన్నయ్య, పంచాయితీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుదాస్, శివుడు, శ్రీనివాసులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద దివ్యాంగుల కోసం నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి మరియు హెూప్స్ ఫౌండేషన్ హస్తం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి మరియు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కలసికట్టుగా ప్రతినెలా అనేక మంది నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన నిత్యావసర సరుకులను అందిస్తూ, వారి కుటుంబాలకు కొంతమేర ఆదుకోవడం జరుగుతోంది.ఈ నెల, మార్చి 2025లో, హెూప్స్ ఫౌండేషన్ తమ వంతు సహాయంగా ఇచ్చిన ఒక నెలకు సరిపడ సరుకులను, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సభ్యులు ఎంతో వెనుకబడి ఉన్న కుటుంబాన్ని వెతికి, ఒంగోలు సంతపేటలో నివసించే నిరుపేద దివ్యాంగురాలు సుభాషినికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీను, బ్రహ్మారెడ్డి, రాధా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు తమకు చేతనైన సహాయం అందించాలని, ఎందరో నిరుపేదలు మరియు దివ్యాంగులు ఆకలితో అలమటిస్తున్న పరిస్థితుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని సహాయం చేయదలచిన వారు 8500009928 నంబర్ కు సంప్రదించమని పిలుపునిచ్చారు.

# ఆన్లైన్ బెట్టింగులకు, దూరంగా ఉండాలి.....ఎస్ఐ సాగర్



నార్పల ( జనం రిపోర్టర్ ) : ఆన్లైన్ బెట్టింగులకు, లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని నార్పల ఎస్ఐ సాగర్ శుక్రవారం ఒక ప్రకటన చేశారు. ఆన్లైన్ బెట్టింగులు ఆడటం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారు. తద్వారా జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఒకసారి ఆడి చూద్దామని సరదాగా మొదలుపెట్టి వీటి బారిన పడిన యువకులు బయటకు రావడం అనేది కష్టతరమైన విషయం అన్నారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని ఆశ పడొద్దు అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ కారణంగా ఎంతో మంది జీవితాలు దుర్భరంగా, చేతులారా నాశనం చేసుకుంటున్నారు. చాలామంది యువకులు అప్పులు చేసి బెట్టింగ్ యాప్ వలన కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారు.ఐపీఎల్ బెట్టింగ్ పెట్టడం చట్టం విరుద్ధమైన నేరమని అలాంటి వారిని ప్రోత్సహించిన వారు సైతం చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటుంది. అదేవిధంగా నార్పల మండలంలో ఉండే యూట్యూబర్లు, బెట్టింగ్ ప్రమోషన్లకు దూరంగా ఉండాలని సూచించారు.

# ముస్లిం సమాజ అభివృద్ధికి పొన్నూరు అంజుమన్ కమిటీ .. అధ్యక్షుడు మగ్బుల్ బేగ్





పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : ముస్లిం సమాజ అభివృద్ధికి పొన్నూరు అంజుమన్ కమిటీ సేవా దృక్పథంతో పనిచేస్తుందని పొన్నూరు అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మగ్బుల్ బేగ్ అన్నారు. శుక్రవారం షాదీ ఖానాలో కమిటీ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈనెల 23న నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి కేంద్రమంత్రి ప్రేమసాని చంద్రశేఖర్,ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్,మహమ్మద్ నజీర్, ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

# ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి విజ్ఞాన్ నిరులోత్సవ్ 2కే25

## 15వేల మందికి పైగా హాజరైన విద్యార్థులు.













పొన్నూరు మార్చి 21. జనం రిపోర్టర్:విద్యార్థులందరూ వాస్తవికంగా ఉండి... ఆశావాదులుగా ముందుకు సాగాలని ఏపీఎస్సీహెచ్ఈ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) చైర్మన్ ప్రొఫెసర్ కే.మధుమూర్తి అన్నారు. స్థానిక గుంటూరు రూరల్ మండలం పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్ ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫణీ, బిజినెస్ పరేడ్, చిల్ థ్రిల్, స్పోర్ట్స్ ఫెస్ట్ " నిరులోత్సవ్%-%2కే25"ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్-సీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ కే.మధుమూర్తి మాట్లాడుతూ మన జీవితంలో విజయాన్ని సాధించాలంటే రెండు ముఖ్యమైన లక్షణాలు అవసరమన్నారు. అవి వాస్తవికత మరియు ఆశావాదం. వాస్తవికత మనల్ని ప్రస్తుత పరిస్థితులను స్పష్టంగా అర్థం చేసుకునేలా చేస్తుంది. మన బలాలు, బలహీనతలు, అవకాశాలు, అడ్డంకులను నిజాయితీగా స్వీకరించడమే వాస్తవికతని తెలియజేసారు. అలాగే, ఆశావాదం అంటే ప్రతీ సమస్యలో ఒక పరిష్కారాన్ని చూడగల శక్తి అని, ఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపి మనల్ని లక్ష్యాల వైపు నడిపిస్తుందన్నారు. వాస్తవికత మరియు ఆశావాదం ఒకే బరువు తూచే రెండు భుజాల వలె ఉంటాయని, వాస్తవికత మనలను నేలపై నిలబెడుతుంటే, ఆశావాదం మనల్ని ఆకాశాన్ని గమ్యంగా చేసుకునేలా ప్రోత్సహిస్తుందన్నారు. కాబట్టి, జీవితం పట్ల నిజాయితీగా ఉండండి, కానీ ఆశను కోల్పోకండి. వాస్తవికంగా ఆలోచించండి, ఆశావాదిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఇక్కడే డిసైడ్ చేసుకోండి : ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నారేడ్ల లావణ్య.విద్యార్థులు జీవితంలో ఏమి సాధించాలనేది ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఉన్నప్పుడే డిసైడ్ చేసుకుని, దానికోసం కష్టపడాలని కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నారేడ్ల లావణ్య అన్నారు. ఇదే కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన నేను... ఈ రోజు కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులందరికీ మోటివేషన్‌తో పాటు సెల్ఫ్ డిసిప్లేన్ ఉండాలన్నారు. విద్యార్థులు ఏదైనా పనిలో నూరు శాతం ఎఫర్ట్ పెడితేనే విజయం లభిస్తుందన్నారు. వాళ్లు మాత్రమే నిలబడతారు : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య.విద్యార్థులు జీవితంలో మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలంటే... కొత్త టెక్నాలజీలను ఎప్పటికప్పుడు నేర్చుకునే వాళ్లు మాత్రమే నిలబడతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. భవిష్యత్ అంతా ఎంటర్‌టైన్‌మెంట్ రంగానిదేనని పేర్కొన్నారు. లైఫ్ స్కిల్స్, టీమ్ స్పిరిట్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ వంటివి క్లాస్‌రూమ్‌తో పాటు ఆటల్లో ఎక్కువగా పాల్గొనే విద్యార్థుల్లో త్వరగా డెవలప్ అవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్సవాల్లో ఎవరైతే ఎక్కువగా పాల్గొంటారో వాళ్లే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో మొదట ఉద్యోగాలు సాధిస్తారని వెల్లడించారు. గడిచిన 25 సంవత్సరాలల్లో సమాజంలో సోషల్ చేంజ్ బాగా వచ్చిందన్నారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్, సోషల్ డెవలప్‌మెంట్ వంటివి జరగాలంటే మహిళలతోనే సాధ్యమన్నారు. విద్యార్థులు ఓటములను కూడా ఆస్వాదించాలన్నారు.శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ్ తిపాఠి, గౌరవ అతిథిగా యాంకర్, యాక్టర్ విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు రానున్నారు. ఫెస్ట్‌కు సుమారుగా 200 కళాశాలల నుంచి 15 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. 45కి పైగా విభాగాల్లో పోటీలుజాతీయ ఉత్సవాల్లో భాగంగా మొత్తం 45కు పైగా అంశాల్లో పోటీలు నిర్వహించారు. డాన్స్, మ్యూజిక్, థియేటర్ షో, ఫ్యాషన్ వార్, టాలెంట్ హంట్, మైమ్, రీలాథాన్, టీజర్ ట్విస్ట్, డూడుల్ వార్, పేయింటింగ్, మాక్ పార్లిమెంట్, పొయెట్రీ స్లామ్, డిబేట్, షార్ట్ స్టోరీ, బిజినెస్ క్విజ్, యంగ్ మేనేజర్, మార్కెట్ మేకర్స్, త్రోబాల్, ఖోఖో, టెన్నికాయిట్, షాట్‌పుట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్స్, 100 మీటర్ల పరుగు పందెం, మిస్ నిరులోత్సవ్, మిస్టర్ నిరులోత్సవ్, టెక్నికల్ క్విజ్, రాపిడ్ కోడ్, రిసిస్టర్ రష్, ఎలక్ట్రో క్రాస్, డబ స్మాష్, సినీ క్వెస్ట్, విజన్ మాస్టర్... ఇంకా తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు.నిరులోత్సవ్ 2కే25 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల కులాలను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని



ఒక్కరాసముద్రం ( జనం రిపోర్టర్ ) : అసెంబ్లీలో తీర్మానాన్ని హర్షిస్తూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి సూచన మేరకు కార్బన్ టిడిపి కార్యాలయం నందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతపురం ప్రభుత్వాసుపత్రి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకే వెంకటేష్ క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరు ఎంబికే నారాయణస్వామి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాల్ శ్రీకాంత్ టి ఎన్ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండారు శివకృష్ణ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి చిన్న బలగొల్ల మారెన్న శిరిశాల మల్లిక రుద్రాక్షల కొండ ఎడవల్లి రమేష్ తాటికొండ కుళ్లాయప్ప బలగొల్ల జమ్మయ్య ఎడవల్లి చంద్ర మోతి ఎర్రస్వామి సంకుల లక్ష్మయ్య ఎడవల్లి మహేష్ సిరివాటి రాము మోతి రాజు బలగొల్ల జయ శిరిశాల నారాయణస్వామి మోతి రాము శిరిశాల జాను మోతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గుంటూరు డిప్యూటి మేయర్ రేసు లో 56 వ డివిజన్ కార్పోరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను)



గుంటూరు(జనం రిపోర్టర్)గుంటూరు పట్టణం లో గత కొద్ది రోజుల నుండి రాజకీయాలు బాగా రసవత్తరం గా మారాయి. మేయర్, డిప్యూటి మేయర్ ల పీఠాల పై కూటమి కార్పొరేటర్లు అందరూ ఆశలు పెంచుకుంటున్నారు. డిప్యూటీ మేయర్ పదవి కోసం గుంటూరు తూర్పు నియోజకవర్గం 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పదవి కోసం వీరు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కలిసినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యంగా వీరికి కలిసి వచ్చే అంశం ఏమిటంటే పట్టణం లో ఉన్న రెండు నియోజకవర్గాలలో ఆర్య వైశ్య ఓటర్లు సుమారుగా 80 వేలు నుండి 90 వేలు వరకు ఓటర్లు ఉండటం గమనార్హం. కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ గారు ఆర్య వైశ్య కులానికి చెందిన మహిళ. వీరి భర్త గారు ఆయిశెట్టి శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) వీరు కాపు కులమునకు చెందిన వ్యక్తి. ప్రస్తుతం ఉన్న కూటమి కార్పొరేటర్లలో ఆర్య వైశ్య కులంలో గెలుపొందిన ఒకే ఒక మహిళ వీరు. వీరు గత కొన్ని సంవత్సరముల నుండి ఆయిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ను సేవా దృక్పథంతో నడుపుతున్నారు. ఈ ట్రస్టు ద్వారా కోవిడ్ సమయాలలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు, పాలు పండ్లు పంపిణీ చేసి ఓటర్ల మనసులు గెలుచుకొని గత ఎన్నికలలో కార్పొరేటర్ గా ఎన్నిక అయినారు. గత ఎన్నికలలో వీరిని పార్టీ మనిషిగా చూడకుండా కోవిడ్ సమయాలలో సేవా దృక్పథంతో పనిచేసిన వ్యక్తులుగా గుర్తించి ఆ డివిజన్ ఓటర్లు వీరికి పట్టం కట్టారు. అప్పటినుండి వీరు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ దంపతులు ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. డివిజన్ ప్రజలు కూడా వీరికి ఎల్లప్పుడూ అన్ని విషయాలలో సహకరిస్తూ ఉంటున్నారు.ఈ కార్పొరేటర్ కు డిప్యూటీ మేయర్ పదవి రావాలని ఇలాంటి వ్యక్తులు పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు చేస్తూ పట్టణ అభివృద్ధికి తోడ్పడతారని డిప్యూటీ మేయర్ పదవి రావాలని డివిజన్ ప్రజలుఅందరూ ఆశపడుతున్నారు.

# జిల్లా గీతం పై మనో తో కలెక్టర్ సమావేశం



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా గీతాన్ని పాడాలని జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రముఖ గాయకులు మనో నాగుర్ బాబు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను ఆయన చాంబర్లో కలిశారు.. చందోలు బంగ్లాముఖి దేవాలయానికి వెళ్తూ, మార్గమధ్యం లో ఆయన కలెక్టర్ ను కలిశారు. కలెక్టర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారిరువురు 10 నిమిషాల పాటు జిల్లా గీతం పై చర్చించుకున్నారు. కలెక్టర్ కోరిక మేరకు బాపట్ల జిల్లా గీతాన్ని ఆలపించడానికి మనో అంగీకరించారు.బాపట్ల జిల్లా గీతాన్ని తయారు చేయాలని గత ఏడాది కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, భావపరి పుస్తకో ద్యమ సమితి వారు బాపట్ల చరిత్ర ప్రతిబింబించే విధంగా జిల్లా గీతాన్ని రచించాలని రచయితలకు విజ్ఞప్తి చేస్తూ పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు 10 ఎంట్రీలు వచ్చాయి. వీటిని అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించి, భావపురి రచయుతల సంఘం కార్యదర్శి నందిరాజు విజయ్ కుమార్ రచించిన గీతాన్ని బాపట్ల జిల్లా గీతంగా ఎంపిక చేశారు.బాపట్ల జిల్లా విశిష్టతపై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాన్ని కలెక్టర్ ద్వారా మనోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, కాకుమాను గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయుని అచ్యుతుని నాగపూర్ణ రమాదేవి, పుస్తకోద్యమ సమితి కార్యదర్శి జీవీ పాల్గొన్నారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు...



నార్పల మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట్ నరసానాయుడు ఆధ్వర్యంలో చేనేతలకు ఉచిత విద్యుత్, ముడి సరుకు సబ్సిడీ, ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద 50 వేల రూపాయలు అదనంగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. అదేవిధంగా ప్రజలకు మంచి చేసే విధంగా రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారు ఉండకూడదు అనే లక్ష్యంగా నిరుపేదలకు ఇల్లు మంజూరు అదనంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 50వేల రూపాయలు మంజూరు చేస్తున్నారన్నారు. చేనేత కార్మికులకు విద్యుత్ 200 యూనిట్ల వరకు ఉచితం అదేవిధంగా పవర్ లూమ్స్ చేనేత కార్మికులకు 500 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తామన్నారు. చేనేత కార్మికులకు ముడి సరుకు సబ్సిడీ తో ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అయితే పట్టణాల్లో అయితే నేమి సిసి రోడ్లు వేసి అభివృద్ధి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో ఎక్కడా కూడా సిసి రోడ్లో వేసిన దాఖలాలు లేవన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో అభివృద్ధి అనేది కనుమరుగైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పరిగెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు, మండల కన్వీనర్ ఎర్రి నాగప్ప, చామలూరు శ్రీనివాసులు, నడిమిదొడ్డి బొగ్గు నారాయణస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ పిఎల్ లక్ష్మీనారాయణ, నడిమిదొడ్డి చంద్ర మోహన్ రెడ్డి, చామలూరు వెంకట శివ, కుళ్లాయప్ప,తుంపెర నాగేష్, కేశేపల్లి నాగేంద్ర,జయరాం, నిలువురాయి ఆది, నడిమింటి రాము, తలారి మహేష్, నల్లపరెడ్డిపల్లి గోవర్ధన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యవారి పేట లో ఎన్టీఆర్ క్రికెట్ మెగా టోర్నీని ప్రారంభించిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు.



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం అయ్యవారిపేట గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించబడింది . మొదటి మ్యాచ్ ను టాస్ వేసి గుండాల కాలనీ సీతాపురం జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని పూజ చేసి వల్లభనేని చందు ప్రారంభించారు.. క్రీడాకారులను ఉద్దేశించి చందు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా బాగా చదువుకొని తద్వారా క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ప్రత్యేకమైన స్పోర్ట్స్ పాలసీని క్రీడాకారులకు వివరించారు. ఏజెన్సీలో క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నీ 10 రోజులపాటు జరుగుతుందని టోర్నీలో విజయం సాధించిన మొదటి జట్టుకు 30 వేల రూపాయల నగదు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మరియు రన్నర్ జట్టుకు 15 వేల రూపాయల నగదు అందిస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు ,త్రిపుర పెంట వీడు గ్రామ అధ్యక్షుడు దుద్దుకూరు సతీష్, టోర్నీ నిర్వాహకులు కాంతారావు ,కిరణ్ రామ్మూర్తి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం.. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్





పొన్నూరు ( జనం రిపోర్టర్ ): పెదకాకాని మండలంలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరికీ 3 సెంట్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పెదకాకాని మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పెదకాకాని సెంటర్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు పేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంటు పల్లెల్లో 3 సెంట్లు స్థామని ప్రకటించి 9 నెలలు అవుతున్న ఇంతవరకు పట్టించుకోవడంలేదని వెంటనే నెలరోజుల్లో పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నివేశన స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో పేద ప్రజల ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాహసిల్దార్ కృష్ణకాంత్ కు అర్జీలు అందజేశారు.కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, జిల్లా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, పెదకాకాని గ్రామ సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు, వెనిగండ్ల కార్యదర్శి బుల్ల బాబురావు, నంబూరు కార్యదర్శి కూసం నాగిరెడ్డి, రామిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, రెంటాల మోజస్, బాబు,దేవి,ప్రియాంక, అర్జీదారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయానిధి చెక్కులను పంపిణీ చేసిన ధూళిపాళ్ళ.

పొన్నూరు ( జనం రిపోర్టర్ ): అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు , సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శనివారం అందజేశారు.లిలబ్ధిదారుని వివరాలు పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన షేక్ రేష్మ రూ.1,78,000,షేక్ మున్నా 40,000, రాచమంతి పాములు 42,000, కంకిపాటి సోమేశ్వరరావు 50,900,రావి మోహన్ బాబు 1,21,656పెదకాకాని మండలం రామచంద్రపాలెం గ్రామానికి చెందిన మోపర్తి రంగారావు రూ.1,05,343,ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్ది రమాదేవి రూ.41,200.నంబూరు గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సత్తార్ రూ.55,065, యజరయ్య 37,836 చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ను సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిబంధనలు సరే ప్రజాభిప్రాయం అక్కర్లేదా ...?

### గ్రామంలో మద్యం దుకాణం వద్దంటూ మహిళల ఆందోళన

### రేపల్లె.. పేటేరు ప్రధాన రహదారిపై రాస్తారోకో




రేపల్లె , ( జనం రిపోర్టర్ ): గుడి బడి మధ్య మద్యం దుకాణం ఎలా ఏర్పాటు చేస్తారు, నిబంధనలు సరే ప్రజాభిప్రాయం అక్కర్లేదా ...? ఇదెక్కడి న్యాయం అంటూ మహిళలు ఆందోళనకు దిగారు. మండలంలోని పేటేరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాన్ని ఊరి చివరకు తరలించాలని మహిళలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 100 మీటర్ల దూరం ఉంటే సరిపోతుందా ప్రజాభిప్రాయాన్ని గౌరవించరా అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు శివప్రసాద్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. మద్యం దుకాణాన్ని తరలించాలని సదరు నాయకుని వద్దకు వెళితే మద్యం దుకాణాలు లేకపోతే మీకు పింఛన్లు ఎలా వస్తాయంటూ అడిగారని వాపోయారు. నిబంధనల మేరకు మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నామని మీరు ఏదైనా మాట్లాడాలంటే చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్లాలని మాట్లాడటం సరికాదన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి అని చెబుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళలకు మద్యం దుకాణాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని చెబితే పట్టించుకోకుండా పరుష పదజాలంతో మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు. గుడికి బడికి మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయట వలన మహిళలు టీనేజ్ పిల్లలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మందు బాబులు ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని అశాంతిగా మారుస్తారని అన్నారు. మద్యం అమ్మితేనే పింఛన్లు ఇస్తున్నామంటూ మాట్లాడుతున్నారు కానీ రోజుకు రూ1000 రూపాయలు సంపాదించే మగవాడు రూ .700 రూపాయలు మద్యానికి పోసి రూ .300 ఇంట్లో ఇస్తున్నారని మండిపడ్డారు. మద్యం దుకాణాలు లేకపోతే వెయ్యి రూపాయలు ఇంటికి వస్తాయని దీంతో ప్రభుత్వం ఇచ్చే పింఛన్ల కంటే ఇవే ఎక్కువగా ఉంటాయని మహిళలు తెలిపారు.గ్రామం మధ్య నుంచి మద్యం దుకాణాన్ని ఊరి చివరకు తరలించుకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వెంటనే మద్యం దుకాణం ఏర్పాట్లను విరమించుకోవాలని కోరుతూ రేపల్లె పేటేరు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ మల్లికార్జునరావు ఆందోళనకరులతో మాట్లాడి రాస్తారో విరమింప చేశారు

## ముఖ్యమంత్రి సహాయానిధి

### చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన - ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ లబ్ధిదారుని వివరాలుపెదకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన షేక్ రేష్మ కి రూ.1,78,000/-,షేక్ మున్నా కి 40,000/-, రాచమంతి పాములు కి 42,000/-, కంకిపాటి సోమేశ్వరరావు కి 50,900/- రావి మోహన్ బాబు కి 1,21,656/-లి పెదకాకాని మండలం రామచంద్రపాలెం గ్రామానికి చెందిన మోపర్తి రంగారావు కి రూ.1,05,343/-లి పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్ది రమాదేవి కి రూ.41,200/-పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సత్తార్ కి రూ.55,065/- మరియు నంబూరు యజరయ్య కి 37,836/-చెక్కులను ధూళిపాల నరేంద్ర కుమార్ చేతుల మీదగా అందజేశారుఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీధర్ గుజ్జేటి కి డాక్టరేట్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కిట్స్‌డబ్ల్యు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సి యస్ ఈవిభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పనిచేస్తున్న శ్రీధర్ గుజ్జేటికి చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈరోజు శుక్రవారం ఇక్కడ ఒక ప్రెస్ నోట్‌లో,కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ, శ్రీధర్ గుజ్జేటి "ఆప్టిమైజ్డ్ బ్యాక్‌గ్రౌండ్ సబ్‌ట్రాక్షన్ ఫర్ హై-పెర్ఫార్మెన్స్ వీడియో టెక్స్ట్ డిటెక్షన్ అనే అంశంపై తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు.చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీలోని భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం యొక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సెల్వప్రియ సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా పూర్తి చేశారుఅతని పరిశోధన పని వీడియో సీక్వెన్స్‌లలో టెక్స్ట్ డిటెక్షన్ యొక్క ఖచ్చితత్వం మరియు సామర్థ్యాన్ని పెంచడానికి నేపథ్య వ్యవకలన పద్ధతులను మెరుగుపరచడానికి వర్తిస్తుంది.ఈ అద్భుతమైన పరిశోధన డైనమిక్ వీడియోస్ నుంచి టెక్స్ట్ నేపథ్యాలను నిర్వహించడం మరియు సవాలుతో కూడిన వాతావరణాలలో మెరుగైన టెక్స్ట్ వెలికితీత కోసం రియల్ టైమ్ ప్రాసెసింగ్‌ను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.అంతే కాకుండా పరిశోధన ప్రయాణంలో, శ్రీధర్ ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్‌లో 4 సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు శ్రీధర్ గుజ్జేటిని శుభాకాక్షలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ విభాగం అధిపతి, డాక్టర్ పి. నిరంజన్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల శ్రీధర్ గుజ్జేటి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## భగత్ సింగ్ పోరాట స్పూర్తితో.. విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకై పోరాటాలు నిర్మిద్దాం.....

### ఆర్మూర్ల తిరుపతి, పివైఎల్ రాష్ట్ర నాయకులు, కే ధర్మేందర్, జిల్లా అధ్యక్షులు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:మార్చ్ 21. ఎన్ టి పి సి, ఐ ఎఫ్ టి యు ఆఫీసులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ల 94వ వర్ధంతి సభ పోస్టర్లను పి వై ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా తిరుపతి, ధర్మేందర్ లు మాట్లాడుతూ.. పివైఎల్, పి డిఎస్యు ల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 94వ. వర్ధంతి సభలను ఈనెల 23




నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా జరపాలని ముఖ్యంగా యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, అలాగే సామ్రాజ్యవాదానికి భారత విద్యార్థి నిరుద్యోగులపై ట్రంపు దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలని, బిజెపి మతోన్మాద పాపిష్ట విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, పి వై ఎల్, ఐఎఫ్టియు నాయకులు ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, కే మహేందర్, ఈదునూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## భాదితునికి ఆర్థిక సహాయం అందజేత



రేపల్లె, ( జనం రిపోర్టర్ ): నియోజకవర్గం లోని కూచినపూడి మరియు గరువుపాలెం పంచాయితీ ఏరియాలో ఎవరికి ఆర్థిక సహాయ పరంగా మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాల వారికి మేము ఉన్నాము అంటూ ముందుకొచ్చి వారి సమస్యలు ఓర్పుగా విని వారి సమస్యలే మా సమస్యలుగా భావించి అలుపెరగని రాజకీయ నాయకులు రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము అందరి మన్ననాలు పొందుతూ ఈరోజు శుక్రవారం మండలంలోని కూచినపూడి పంచాయితీ ఎస్టీ కాలనీలో ఊపిరితిత్తులతో బాధపడుతున్న గుణ్ణం సత్యం కుటుంబానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ ఆదేశాల మేరకు సత్యం కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, పుప్పాల నాంచారయ్య, పులగం నాని మరియు యానాది కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీకి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి వెళ్లిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ): రామగుండం:మార్చ్ 21. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ వంటి ముఖ్య అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారి సమస్యల పరిష్కారానికిముఖ్యమంత్రి తో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అసెంబ్లీలో చర్చలు జరపడం, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

## నవోదయ 2 .0 పై అవగాహన సదస్సు



రేపల్లె , ( జనం రిపోర్టర్ ): మన రాష్ట్రములో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న నవోదయం 2.0 కార్యక్రమములో భాగంగా శుక్రవారం డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఒంగోలు కె హేమంత నాగ రాజు గ , డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్,బాపట్ల దేవదత్తు గ మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ రామారావు , స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీ రామ్ ప్రసాద్ తో కలిసి దిండి పంచాయతి పరిధిలో గల అదవల గ్రామంలో గ్రామ సభ నిర్వహించి అవగాహన సదస్సును ఏర్పాటుచేసారు . ఈ సదస్సులో డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఒంగోలు వారు మాట్లాడుతూ నాటు సారా సేవనం వ్యక్తులపైనే కాకుండా కుటుంబాల పైన, సమాజం పైన తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ వ్యాపారం లో నిమగ్నులైన వారికి ప్రత్యామ్నయ జీవనోపాధులు కల్పించడం, వ్యక్తులకు నాటు సారా వ్యసనం నుంచి దూరం చేయడం, మరియు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడం నవోదయం 2.0 యొక్క ముఖ్య ఉద్దేశం. మనమందరం చేయి చేయి కలిపి మన గ్రామాన్నిసారాయి రహిత గ్రామంగా మార్చుకుందామని అందరి చేత వాగ్దానం చేయించారు. సారాయి తయరీ, రవాణా, అమ్మకం మరియు ముడి పదార్థాల అమ్మకాల గురించి మీకు తెలిసిన సమాచారమును ఈ క్రింది నెంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా తెలియ పరిచి నాటుసారాయి మరియు అక్రమ మద్యాన్ని అరికట్టుటకు సహకరిస్తారని ఆశిస్తున్నాను. సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉ%శీ%చబడతాయని హామీ ఇస్తున్నాము అని తెలిపారు. ఈ సదస్సులో నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది, ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, పోలీస్ వారు స్వయం సహాయక బృందాలు, మహిళ పోలీస్, వి ఆర్ ఓ పంచాయతి సెక్రటరీ, ఫారెస్ట్ ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .



## నగర పాలక డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో బేకరీలు , స్వీట్ షాపులలో తనిఖీలు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:మార్చ్ 21. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు , స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు



చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ, మరొక స్వీట్ షాపు నుండి రూ 20,000/- జరిమానాగా వసూలు చేశారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయి%శీ%చినా , నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## డిసిపిని కలిసిన విసం సురేందర్ రెడ్డి

హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): ఈరోజు వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో క్రైమ్ డీసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బెదరకోట జనార్ధన్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి కమిషనరేట్ కార్యాలయంలో కలిసి పూల బొకె అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## బూటకపు ఎన్కౌంటర్ లను నిలిపివేయాలి...

### ఆదివాసి గిరిజనులలో చంపుతున్న అమీషా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం.....

#### జూపాక శ్రీనివాస్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి...




రామగుండం ( జనం రిపోర్టర్ ): రామగుండం:మార్చ్ 21. స్థానిక ఎన్టిపిసి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్. మాట్లాడుతూ.. ఛత్తీస్ గడ్ బీజాపూర్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో దండకరణ్యంలో ఆపరేషన్ కుమ్మింగ్ పేరుతోటి కగార్ పేరుతోటి అమాయక గిరజన ప్రజలను, ఆదివాసులను ఎన్కౌంటర్ చేస్తున్నారు, వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ఆనితెలిపారు.బిజెపి ప్రభుత్వం మోడీ అమిషాలు అడవుల్లో ఉన్న సంపదను కార్పొరేటర్ శక్తులకు దోచిపెట్టడానికి కుట్ర పలుతున్నారు. అందులో భాగంగానే మావోయిస్టులను అంతం చేస్తామని, పదేపదే చెప్తున్నారు.వెంటనే ఎన్కౌంటర్లు నిలిపివేయాలని ఆదివాసుల పైన దాడులు ఆపాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్ చేస్తుందని తెలిపారు.2024 నుండి 26 వరకు మావోయిస్టులేని దేశాన్ని తయారు చేస్తామని గొప్పగా చెబుతున్నారు, మావోయిస్టులు లేకుండా చేయడం కాదు దేశంలో నిరుద్యోగం లేకుండా చేయండి, అవినీతి లేని రాజకీయాలు చేయండి, కులము మాత్రం పేరుతోటి చిచ్చు పెడుతున్న పెట్టడం మానుకోండి, అనేక సంవత్సరాలుగా ఆదివాసుల హక్కులు కాలరాస్తున్నారు.రాజ్యాంగాన్ని తొక్కి హక్కులు లేకుండా చట్టాన్ని ధిక్కరిస్తూ, తమ ఇష్టారాజ్యంగా వివరిస్తున్నారు. అమీషా మోడీ తన ఎజెండా కొనసాగిస్తున్నారని అన్నారు. ఖనిజ సంపదలను రాబందు లాగా దోసుకుపోవడానికి సిద్ధంగా ఉన్న కార్పోరేటర్లకు బిజెపి రెడ్ కార్పొరేటర్ పరుస్తుంది,ఇప్పటికే 98 మందిని పొట్టన పెట్టుకుంది గత సంవత్సరం 79 మందిని ఎన్కౌంటర్ పేరుతో చంపారు.అనేక మంది రాజకీయలు నక్సలైట్ ఏజెంట్ అనే మా ఏజెంట్ అని ఎన్నోసార్లు ప్రకటించారు.నక్సలైట్లు ఈ దేశ అభివృద్ధి కోసం పేద ప్రజల కోసం తమ ప్రాణాలు అర్పిస్తున్నారనేది ప్రజలకు అర్థం అవుతుంది,ఇప్పటికైనా ఆపరేషన్ కాగా నిలిపివేయాలి, బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి,లేనియెడల ఉద్యమాలు తప్పవు మతతత్వ బిజెపి పార్టీకి బుద్ధి చెప్పవలసిన అవసరం ఉంది అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ,మార్త రామన్న, గొల్లపల్లి చంద్రన్న, గూడూరు వైకుంఠం, తుళ్ళ శంకర్ ,నరసయ్య, రాజయ్య లు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న వైకాపా నేతలు



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండలంలోని కరికెర పంచాయతీ వైఎస్ఆర్సిపి సర్పంచ్ గౌరమ్మ మనవరాలు వివాహ వేడుకలు రోళ్ళ మండల కేంద్రంలో లక్ష్మీ ప్యాలెస్ లో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు హెచ్ బి నర్సి గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ ,మందలపల్లి సర్పంచ్ అశ్వత్,దాసరపల్లి చిత్తయ్య,మాజీ డీలర్ మల్లేషప్ప,గుడ్డదహళ్లి నాగరాజు, లింగరాజు, నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతుల ఆశీర్వదించారు అనంతరం సర్పంచ్ గౌరమ్మ తనయుడు శివన్న వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వారికి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు

# రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం చారిత్రాత్మకం... తాళ్లపెల్లి యుగేందర్ అధ్యక్షులు ఎస్సీ విభాగం....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 21. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో.. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో సంబరాలు జరుపుకునే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,



దామోదర రాజనర్సింహా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, స్వీట్ల పంపిణీ జరిపిన అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ మాట్లాడుతూ..అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడానికి ముందు, ఈ అంశంపై తీవ్ర చర్చలు జరిగాయి. ఎస్సీ వర్గీకరణ కోసం జరిపిన నిరసనలు, ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వానికి ఇచ్చిన ఒత్తిడి కారణంగా ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. బిల్ ఆమోదం తరువాత, గోదావరిఖని చౌరస్తాలో తమ విజయాన్ని పంచుకున్నామని,ఈ సంబరాలు ఆర్థిక సామాజిక వికాసం కోసం ముఖ్యమైన అంచనాలని సూచిస్తున్నాయి. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం ద్వారా ఎస్సీ వర్గానికి ప్రత్యేకమైన అవకాశాలను అందించనుంది. ఇది రాజకీయ మైదానంలో ఒక నూతన దిశగా చలనాన్ని సూచిస్తోంది, తద్వారా సామాన్య ప్రజలకు మరింత శ్రేయస్సు కలిగించగలుగుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, భవిష్యత్తులో మరింత కార్యక్రమాలకు అండగా ఉంటామని తెలియజేశారు. ఇలాంటి విజయాలు, పార్టీకి సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో, ప్రజల మద్దతు పొందడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన సర్పంచ్ అశ్వత్



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మడకశిర నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి పార్టీ పరిస్థితిపై క్లుప్తంగా వివరించినట్లు సర్పంచ్ అశ్వత్ తెలిపారు రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధికారం రావడానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడానికి అవకాశం కల్పించిన మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప కు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల పాఠశాల ప్రవేశానికి గడువు పొడిగింపు చివరి తేదీ మార్చి 25



నందలూరు, ( జనం రిపోర్టర్ ) : అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు), నందు 5 వ, 6 వ మరియు ఇంటర్మీడియట్ తరగతులలో ప్రవేశాలకు మార్చి 15 నుండి మార్చి 25 వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ నాగేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు వెబ్సైటు నందు పొందు పరిచిన ఖాళీలను చూసి దరఖాస్తు చేసుకోవలని తెలిపారు. నందలూరు పాఠశాల మరియు కళాశాల యందు అధునాతన పద్దతిలో అనుభవజ్ఞులు అయినటువంటి ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన, ఉచిత కంప్యూటర్ విద్యా, లైబ్రరీ, లాబ్స్, సబ్జెక్టు క్లబ్స్, రుచికరమైన మరియు పౌష్ఠిక ఆహారం, ఆహ్లాదకరమైన వాతావరణం, జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా పోటీలకు తర్ఫీదు మరియు విశాలమైన క్రీడా ప్రాంగణం వంటి సదుపాయాలు కలవని, ముఖ్యంగా ఆన్లైన్ లో అప్లై చేసి పరీక్ష రాసి ఉతీర్ణులైన వారికీ మాత్రమే పాఠశాలలో మరియు కళాశాలలో ప్రవేశానికి అర్హులని అన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.

# ఆర్టీసీ కార్గో ద్వారా మన ఇంటి వద్దకే రాములవారి తలంబ్రాలు.. వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ.!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ ఆర్టీసీ ప్రారంభించిన లాజిస్టిక్ సర్వీస్ ద్వారా గత నాలుగు సంవత్సరాలలో 2 దపాలుగా మేడారం జాతర సమ్మక్క సారక్క మొక్కు బంగారం మరియు 3 దపాలుగా భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు భక్తుల ఇంటి వద్దకే అందించడంలో వికారాబాద్ జిల్లాలోని భక్తులు అత్యధికముగా బుకింగ్ చేసుకొని తెలంగాణ లోనే వికారాబాద్ డిపో ని మొదటి స్థానంలో నిలిపిన భక్తులకు మరొక సారి ఈ ఏడాది సైతం సీతారాముల కల్యాణ తలంబ్రాలు కేవలం 151/- రూపాయలకు ఇంటి వద్దకే పంపిణీ చేసేందుకు టి జి ఎస్ ఆర్ టి సి సిద్దమైంది..భద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరగనుండగా, కళ్యాణానికి వెళ్లలేని భక్తులు తలంబ్రాలు ఆర్టీసీ కార్గో ద్వారా పొందవచ్చు. ఇందుకు గాను భక్తులు కేవలం 151/- రూపాయలు చెల్లించి, సమీపంలోని కార్గో కార్యాలయం లో బుకింగ్ చేసుకోవచ్చు అని ఈ అవకాశం ఈ నెల 12 నుంచి ప్రారంభం కాగా, ఏప్రిల్ 7 వరకు ఉంటుంది అని వికారాబాద్ డిపో మేనేజర్ గడ్డం అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు..రాముల వారి తలంబ్రాల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు వికారాబాద్ డిపో: వసంత్: 9154298740 సుదర్శన్: 9989241020వికారాబాద్ కార్గో: చంద్రశేఖర్: 9177636149చేవెళ్ళ కార్గో : సంగమేష్ : 9177567300తొరమామిడి : ప్రవీణ్ రెడ్డి : 7799520031 మీకు ఎలాంటి సమాచారం కావాలన్నా ఈ నెంబర్లకు ఫోన్ ఫోన్ చేసి సమాచారము తెలుసుకోవాలని వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ అన్నారు.



# ప్రపంచ నీటి దినోత్సవం



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి లో ప్రపంచ నీటి దినోత్సవం వరల్డ్ వాటర్ డే 2025 అంశం హిమానీనదాల పరిరక్షణ పురస్కరించుకొని నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమమును పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు నీరు లేక జీవకోటి మనుగడలేదు ప్రతి ప్రాణి జీవించడానికి పరిశుభ్రమైన నీరు అవసరం. ప్రతి వ్యక్తి ప్రతిరోజు ఐదు లీటర్ల నీరు త్రాగడానికి వ్యక్తిగత అవసరాలకు 50 లీటర్లు ఇంటి అవసరాలకు 200 లీటర్ల నీరు కావాలి. ప్రస్తుతము 25% మందికి పరిశుభ్రమైన నీరు లభించక ప్రతి సంవత్సరము 14 లక్షల మంది మరణించడం జరుగుతున్నది. 2050 సంవత్సరం వరకు 55 శాతం మందికి పరిశుభ్రమైన నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుంద ని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలియజేస్తున్నాయి. నిత్యజీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎందుకంటే భూమిపై శాతం నీరు ఉన్నప్పటికీ దానిలో 20 శాతం మాత్రమే మంచినీరు చెరువులు బావులు నదుల ద్వారా మనకు లభిస్తున్నది. పెరుగుతున్న జనాభా అవసరాలకు ఈ నీరు సరిపోవడం లేదు. అంతేకాకుండా మారుతున్న జీవనశైలి పెరుగుతున్న కాలుష్యము ఉష్ణోగ్రతలు వాతావరణంలో పెరిగి భూమి లోపల నీటిని పీల్చివేస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయి. ఈ వాతావరణ కాలుష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమయ్యే పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది. మనకు పరిశుభ్రమైన నీరు దొరకడం లేదు మనము ఫిల్టర్ చేయబడిన క్యాన్లు బాటిల్ నీటిపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతున్నది మనందరం ఈ విషయమును తీవ్రంగా తీసుకుని నీటిని చుక్క చుక్క గా పొదుపు చేసి భావితరాలకుఅందించవలసిన బాధ్యత ఉంది నీటిని ఈ రకంగా పొదుపుచేయవచ్చు1 నల్లాల నుండి నీరు కారిపోకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి2 మనం కాళ్లు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటిలోని చెట్లకు మళ్ళించాలి3) వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి4 మనము పళ్ళు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి5 వాన నీటిని చెరువులలోకి కాలువలలోకి మళ్ళించాలి6మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన నీరు మనకు లభిస్తుంది. ఈ రకంగా మనం నీటిని సంరక్షించుకోవాలి మన పాఠశాల గత 30 సంవత్సరములుగా పర్యావరణ మిత్ర యూనిట్ ఎన్ జి సి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మార్చి 22ను ప్రపంచ జల సంరక్షణ దినంగా పాటించడం జరుగుతున్నది. ఆ విధంగా ఈరోజు ఈ కార్యక్రమంనిర్వహించుకుంటున్నాము. అనంతరము విద్యార్థుల ఉపాధ్యాయులచే త్రాగునీరు సాగునీరు జీవనానికి మారుపేరు జల సంరక్షణ ప్రకృతి రక్షణ నీటిని కాపాడుకుందాం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది అనంతరము నీటి సంరక్షణకై అవగాహన కల్పించుటకు మరియు ప్రజలకు చైతన్యం కలిగించుటకు కరపత్రములు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్,ఈ ప్రవీణ్,అచ్యుత్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, వై అరుణ, సిహెచ్ సంధ్య,సిహెచ్ సుచిత్ర, జి సంధ్య,సరిత లావణ్య, రాధాకుమారి,భవాని,సబిహ మౌనిక,దేవిక, ప్రవళిక, మొదలగు వారు పాల్గొన్నారు.



# చిగతుర్పి నూతన కాలనీలో పుష్కలంగా నీరు



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలోని నూతన కాలనీలో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు కొత్తగా బోరు వేయించారు. ఈ క్రమంలో పుష్కలంగా నీరు లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం నూతనంగా బోరువేయడానికి కృషి చేసిన ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లకు చిగతుర్పి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు భోజరాజు, సర్పంచ్ శివరుద్రమ్మ హనుమంతరాయప్ప, మంజునాథ్, రంగస్వామి, రంగనాథ్,గుజ్జేరి, రిపోర్టర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక పర్యటన జిల్లా డి ఏమ్ అండ్ హెచ్ వో జి.గీతాభాయి



మొగల్తూరు మార్చి 21 జనం రిపోర్టర్:ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి.ఎమ్. అండ్ .హెచ్. వో డాక్టర్ జి గీతభాయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించరాదని సూచించారు. తొలుతగా ఆసుపత్రి లోని ఆయా విభాగాలను పరిశీలించిన ఆమె ఆసుపత్రి ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటంతో వైద్యాధికారులు పై సిరియస్ అయ్యారు. మనమే పరిశుభ్రత పటించకుంటే ఎలా అని ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తుందని అందుకు అనుకూలంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు. జిల్లాలో మాత శిశు మరణాలు తగ్గాయని వేసవికాలం కావడంతో ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలపై సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలోనే ప్రైవేటు హాస్పిటల్స్ ను తనిఖీ చేస్తామని ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్లు బెడ్లు ఏర్పాటు చేసి చికిత్స చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ల్యాబ్స్, స్కాన్ సెంటర్స్ నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయా పరీక్షలకు సంబంధించి ఫీజుల వివరాలను డిస్ప్లే బోర్డులో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు వైద్యాధికారి డాక్టర్ ఓ దినేష్, డాక్టర్ పార్వతి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.



# పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : పధవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్షల నిర్వాహకుల కు ఆదేశించారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లా లో 69 సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లా లోని జడ్ పి ఎచ్ ఎస్ బాలురు , జడ్ పి ఎచ్ ఎస్ బాలికలు, సెంట్ అనంతోనీ( హై స్కూల్ , సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థులలో 12832 మంది హాజరయ్యారని,60 మంది



గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు , టాయిలెట్ , విద్యుత్తు , వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో సెంటర్ ఇంచార్జి లు , సంబధిత అధికారులు ఉన్నారు. .

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్షల నిర్వాహకుల కు ఆదేశించారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లా లో 69 సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లా లోని జడ్ పి ఎచ్ ఎస్ బాలురు , జడ్ పి ఎచ్ ఎస్ బాలికలు, సేంట్ అంథోని హై స్కూల్, సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థులలో 12832 మంది హాజరయ్యారని,60 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు , టాయిలెట్ , విద్యుత్తు వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో సెంటర్ ఇంచార్జి లు, సంబధిత అధికారులు ఉన్నారు.

# కష్టపడిన ప్రతి జనసేనానికి గుర్తింపు ఉంటుంది.వద్రాణం.







పొన్నూరు మార్చి 21. జనవరి రిపోర్ట్:పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ సమన్వయకర్త వద్రాణం మార్కండేయ బాబు ఆధ్వర్యంలో పొన్నూరు మండల జనసేన నాయకులు , గ్రామ అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మార్కండేయ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎవరు అధైర్యం పడవద్దని రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, మండల నాయకులు గరికిపాటి చిన్నారి, ఎలవర్తి వెంకటేశ్వరరావు, సుధా వసంత్, పసుపులేటి సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు,వెన్ను రామారావు, పోకల సుధాకర్, సొంగ సత్యనారాయణ, మాదాసు అప్పారావు, పట్టణ నాయకులు మల్లెబోయిన గోపికృష్ణ, సింగంశెట్టి శంకర్, చేబ్రోలు పున్నారావు, ఆకుల గోపి మరియు జనసేన గ్రామ అధ్యక్షులు ,పలువురు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం....
## పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలపై సమీక్షా...
## -పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా...



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 21.శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనరేట్



పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్ ఎచ్ -63,ఎన్ ఎన్ ఎచ్ -363 మరియు రాష్ట్ర రహదారి ఎస్ ఎచ్ -1,ఎస్ ఎస్ ఎచ్ -24,ఎస్ ఎచ్ -08,వేరే రోడ్ల లలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారికీ వివరాలు, ప్రమాదం గల కారణాలు, ప్రమాదాల నివారణ తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్, సంబందింత పోలీస్ స్టేషన్ ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా "రోడ్డు సేఫ్టీ" సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సీపీ కి వివరించడం జరిగింది.సిపి మాట్లాడుతూ ... రామగుండం పోలీస్ కమిషనర్ పరిధి మొదల నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీ పై ఒక నమ్మకం, భరోసా కలగాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని , బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారుల తో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబందించిన కారణాలు గుర్తించాలి, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలి. రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్ ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జిబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలను సందర్శించాలి ప్రతి విషయం తెలుసుకోవాలి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలి. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలి. సిసి కెమెరాల ఏర్పాటు కు ప్రాముఖ్యత ఇవ్వాలి నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయి. ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ రవాణాను, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చు. డ్యూటీ సమయంలో సిబ్బంది, అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ , జాగ్రత్తలు తీసుకోని విధులు నిర్వహించాలి అని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జేకే ఓసీకి సంబంధించిన అనుమతుల ఆలస్యాన్ని వెంటనే పరిష్కరించాలి... సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ని కలిసిన బి. జనక్ ప్రసాద్...



రామగుండం( జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 21. సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ బలరాం నాయక్ ని కలిసి ఎల్లందు జీకే ఓసీ, కొత్తగూడెం జేకే ఓసీకి సంబంధించిన అనుమతుల ఆలస్యాన్ని వెంటనే పరిష్కరించాలని కోరిన సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ .బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల కేటీపీఎస్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడుతుందని, రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత పనులను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా జైపూర్‌లో 800 మెగావాట్ల అదనపు విద్యుత్ ప్లాంట్‌ను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర కోల్ సెక్రటరీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలియజేశారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సింగరేణి సీఎండీ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి సింగరేణి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## మత్స్య శాఖ అధికారులను శాశిస్తున్న శింగనమల చెరువు సొసైటీ..!

సింగనమల చెరువులో 115 మంది సభ్యులు ఉంటే, 216 మందితో సొసైటీ దోపిడీ

పాత సభ్యుడు, సభ్యత్వం కోరగా సొసైటీ ప్రెసిడెంట్ దౌర్జన్యకాండ

అనధికారికంగా చెరువులో దిగుతున్న సభ్యులపై చర్యలు తీసుకుంటాం : డిడి మత్స్య శాఖ




అనంతపురం జిల్లా/( జనం రిపోర్టర్):కలం ఇతరుల చేయి పై ఆధారపడితే విధులు నిర్వహించే కలం మూగబోయెను అన్నచందంగా మత్స్య శాఖ వైఖరి నెలకొంది. వివరాలు ఇలా... స్థానిక శింగనమల చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో గతంలో సభ్యత్వం కలిగి సుమారు 10 సంవత్సరాలు జాలరుడిగా బెస్త శ్రీనివాసులు జీవనం సాగించారు. కరోనా సమయంలో స్థానిక చెరువులో నీళ్లు లేకపోయేసరికి ఉపాధి రీత్యా వలస వెళ్లి ప్రస్తుతం తిరిగి స్థానిక ఆధారంతో తిరిగి సభ్యత్వం పొంది పొందాలని అర్జీదారుడు శాఖ ఉన్నతాధికారి, స్థానిక చెరువు సొసైటీ నాయకులకు, పలువురికి విన్నవించుకోగా వాటిని సంఘం వారు వ్యక్తిగతంగా భావించి అధికారులను శాసిస్తూ సభ్యత్వాన్ని అంగీకరించక బెదిరింపులకు పాల్పడుతున్న వైఖరి నెలకొందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో సదరు చెరువులో శాఖ పరిధిలోని అధికారికంగా 115 మంది సభ్యులు చలామణి అవుతున్న తరుణంలో సొసైటీ అండదండలతో అనధికారికంగా 216 మంది చేపలు వేటకు దిగుతున్నట్లు వెల్లడైంది. అదేవిధంగా అధికారికంగా సభ్యత్వం పొందిన 115 మందిలో కూడా స్థానికేతర ఆధారాలు లేకున్నా కూడా వారిని సభ్యత్వంలో వారికి నచ్చిన వారిని కొనసాగిస్తూ అక్రమ అవినీతి ఆగడాలకు పాల్పడుతున్నారు. దాదాపు చేపల వేటకు అధికారిక, అనధికారిక జాలరులు నెలకు నాలుగు సార్లు వేటకు దిగితే, ఒక్కొక్కసారి కి సుమారు 12 టన్నులు చేపలు పడుతున్నారు. అందులో ఒక్క కేజీకి గాను సొసైటీ నాయకులకు పది రూపాయల చొప్పున వారికి కమిషన్ రూపంలో సుమారు లక్ష రూపాయల పైబడి నగదును వారి సొంతం చేసుకుంటున్నారు. వీటిలో శాఖకు కూడా బాగా ముందని విశ్వసనీయ సమాచారం నెలకొంది. ఇటువంటి అక్రమాధికారికా ఆగడాలు బయటకు వస్తాయని పాత సభ్యత్వం కలిగిన సదరు జాలరుడిని సభ్యత్వం కలిగించకుండా, శాఖ ఉన్నతాధికారి సైతం లెక్కచేయకుండా మేము అతనిని సభ్యత్వం కల్పించమని, అతనికి సభ్యత్వం కలిగించిన స్థానికంగా నివాసానికి కారకులైన వారి పైన, ఎక్కువ మాట్లాడితే అతను సింగనమల నియోజకవర్గం లోని మనుగడ సాగించలేరని బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్నారని బాధితుడు వాపోయారు. వీటిపై శాఖ ఉన్నతాధికారి అనధికారికంగా చేపల వేటకు దిగుతున్న వ్యక్తుల పై చర్యలు తీసుకుంటూ వారిని చెరువులోకి దిగనివ్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రస్తుతం సభ్యత్వానికి అభ్యర్థిస్తున్న సదరు వ్యక్తికి సభ్యత్వాన్ని కూడా విచారించి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

## అధికారం లో లేకపోయినా ప్రజల గుండెల్లో స్థానం
## సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 21/ జనం రిపోర్టర్:సిపిఐ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో లేకున్నా ప్రజల గుండెల్లో స్థానం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26, 2024 నాటికి 100వ సంవత్సరంలోకి అడిగి పెట్టిందన్నారు. దేశంలో ఉండేళ్ల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. స్వాతంత్రం కోసం, తెలంగాణ ప్రజలను నిజాం నుంచి విముక్తి కోసం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. కార్మిక కర్షక పీడిత తాడిత ప్రజల గొంతుకగా చట్టసభల్లో బయట పోరాడుతుందన్నారు. పోరాటాల ఫలితంగా దేశంలో పేదలకు ప్రభుత్వ భూమి పంపిణీ, నివేశన స్థలాలు, రైతులకు రుణమాఫీ, పింఛన్లు, తదితర ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. సిపిఐ బలపడితేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. పట్టణం గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా వందేళ్ళ పోరాట చరిత్రను స్మరించుకొని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శత జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ హాజరవుతున్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ వర్ధంతి రోజు మార్చి 23న జరిగే శత జయంతి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు జిల్లా కార్మిక సభ్యులు కళావతమ్మ , శ్రీరామ్,రమేష్, గోపాలకృష్ణ, నేతలు పృథ్వినాదం, వంశీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థి ఎగ్జామ్ సెంటర్ లో అశ్వత్థతకు గురి కావడంతో ఎగ్జామ్స్ సెంటర్లో ట్రీట్మెంట్ అందజేసిన- డాక్టర్ ఉదయ్ కిరణ్...



రామగుండం( జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 21. పదవ తరగతి ఎగ్జామ్ రాస్తూ అస్తవ్యవస్థకు గురైన విద్యార్థికి తక్షణమే ట్రీట్మెంట్ అందించి మానవత్వం చాటిన- డాక్టర్ ఉదయ్ కిరణ్.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు జరిగే సెంటర్లో, బోడకుంట నందన్ వర్మ అనే బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన విద్యార్థి వాంతింగ్ చేసుకొని అశ్వతతకు గురి కావడం,తెలుసుకున్న అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ తక్షణమే అక్కడికి చేరుకొని, ఆ విద్యార్థికి ట్రీట్మెంట్ అందించి యధావిధిగా పరీక్ష రాయించడం జరిగింది. అనంతరం పరీక్ష ముగించుకుని అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ ఉదయ్ కిరణ్ అత్యవసర అంబులెన్స్ లో తాను స్వయంగా విద్యార్థిని తీసుకువచ్చి, హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేసి మరుసటి రోజు యధావిధిగా పరీక్ష రాసే విధంగా విద్యార్థికి ట్రీట్మెంట్ అందించి, వారి కుటుంబ సభ్యులతో ఇంటికి పంపించడం జరిగింది. ఇలాంటి అత్యవసర చికిత్స అందించి మానవత్వం చాటుకున్న డాక్టర్ ఉదయ్ కిరణ్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## సర్ఫేస్ పెట్టుకోమంటూ బేసిక్ తగ్గిస్తారా....
## యాజమాన్య విధానాలతో
## ఆర్థికంగా నష్టపోతున్న సీనియర్ కార్మికులు....
## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్
## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి....



రామగుండం( జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 21.శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అర్జి1, బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో, గోదావరిఖని ఓసిపి-5 కార్మికులతో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కలిసిన సందర్భంగా అనేకమంది కార్మికులు మా జీతాలు తగ్గించారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం 20, 30 సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ లో పనిచేస్తే వయస్సు పైబడి దిగిపోయే టైంలో సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో, ఓసిపి లలో పని చేయడం కోసం యజమాన్యం నోటీసు బోర్డు ద్వారా తెలియజేస్తే, అప్లికేషన్ పెట్టుకున్న పాపానికి సర్ఫేస్ పేరుతో యాజమాన్యం తన అవసరాల నిమిత్తమే ఓపెన్ కాస్టలో ఖాళీలను భర్తీ చేయడానికి, అండర్




గ్రౌండ్ కార్మికుల నుండి అప్లికేషన్లను కోరుతూ తీరా కార్మికులు సర్ఫేస్ వస్తె 20 సంవత్సరాల పైగా చేసిన సర్వీస్ లింకుడు ప్రమోషన్ ఎస్ ఎల్ పి ఇంక్రిమెంట్లతో సహా కట్ చేయడం వలన ఆర్థికంగా నష్టపోతున్నారని, అంతేకాకుండా బేసిక్ తగ్గడం వలన వారి పెన్షన్ గ్రాట్యూటీ కూడా తగ్గి దీర్ఘకాలికంగా నష్టపోయే అవకాశం ఉన్నరని, యాజమాన్యం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వలన కొత్తగా చేరుతున్న యువ కార్మికులు కూడా ప్రమోషన్లు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు.ఇప్పటికైనా యాజమాన్యం ఆలోచించి సర్ఫేస్ పెట్టుకోమని నోటీసు బోర్డు వేసినప్పుడు వేజ్ ప్రొడక్షన్ కల్పించాలని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సీనియర్ కార్మికులు సర్ఫేస్ పెట్టుకుంటే బేసిక్ ప్రొటెక్షన్ కల్పించాలని, యజమాన్యానికి అనేకసార్లు వినతిపత్రం అందించినప్పటికీ పట్టించుకోవడంలేదని, గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి బేసిక్లు నష్టపోయిన కార్మికుల సమస్యలను యజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, పిట్ కార్యదర్శి ఈదా వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, బి ప్రవీణ్, అడుచర్ల మల్లేశం, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేలేరుపాడు లో సర్వసభ్య సమావేశం



వేలేరుపాడు( జనం రిపోర్టర్):వేలేరుపాడు మండల కేంద్రంలోని మండలపరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం శుక్రవారం నాడు ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ యొక్క సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిదులైన ఎమ్ పీ పీ, సర్పంచ్ లు పాల్గొని మండలంలోని మంచినీటి సమస్యలు, మేడేపల్లి, రామవరం పంచాయతీ సబ్సిడీ లోన్ల వివరాల గురించి చర్చించడం జరిగింది, మరియు త్వరలో ఇటీవల 41.15 కాంటూరు లో కలిపిన 14 గ్రామాలకు పరిహారం పంపిణి గురించి తహసీల్దార్ వివరించడం జరిగింది. భవిష్యత్ లో చేయవలసిన పనుల గురించి చర్చించడం జరిగింది,ఈ యొక్క సమావేశంలో ఎంపీ డి వో శ్రీహరి, మండల తహసీల్దార్, డి, వి, సత్యనారాయణ, ఎం పీ పీ దేవి, సర్పంచ్ లు, పిట్టా, ప్రసాద్, రాంబాబు, రంగమ్మ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలి....
## ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ



రామగుండం( జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 21. పెద్దపల్లి: మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని, రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు.శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ,ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించిన అభ్యర్థులకు క్రమబద్దికరణ మంజూరు పత్రాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వస్తున్న నూతన లేఔట్ క్రమబద్ధికరణ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హత గల దరఖాస్తుల క్రమబదీకరణ చేపట్టాలని అన్నారు.రాబోయే వారం రోజులలో జిల్లాల్లో 100% ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రొసిడింగ్స్ జారీ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణాలు, నగరాల్లో ఎల్ఆర్ఎస్ చెల్లింపులు, మార్చి 31 లోపు కడితే వచ్చే 25% రాయితీ పై ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలించి అర్హత గల వారికి ఫీజు చెల్లింపు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలన ఇరిగేషన్ నుంచి ఎన్.ఓ.సి జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని,10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com